



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

సోమవారం 12 జనవరి 2026


# చేపలకు ఆహారంగా మృతిచెందిన కోళ్ళు

- దుర్మార్గంగా వ్యాపారం చేస్తున్న ఆంధ్రవ్యాపారులు
- చెరువు నీళ్ళు కలుషితం
- అనారోగ్యం పాలవుతున్న ప్రజానీకం
- ఆంధ్ర నుండి తెలంగాణకి పాకిన  మాఫియా
- అండగా స్థానిక నాయకులు

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఆంధ్రకు చెందిన కొందరు చేపల పెంపకం దారులు తెలంగాణలో చెరువులలో నిషేధిత కోళ్ల వ్యర్ధాలు మృతి చెందిన కోళ్లను చేపలకు మేతగా అందించి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు. వీరి దుర్మార్గమైన వ్యాపారానికి ప్రజలు రోగాల బారిన పడుతుండటమే కాకుండా మూగజీవాలు సైతం నరకం అనుభవిస్తున్నాయి.గతంలో ఆంధ్రప్రదేశ్‌లో బట్టబయలైన కోడి వ్యర్థాల మాఫియా ఇప్పుడు తెలంగాణలోకి చొరబడినట్టు తెలుస్తుంది. సత్తుపల్లి నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాల్లోని చెరువులను వేలం ద్వారా దక్కించుకున్న ఆంధ్రాకు చెందిన ఓ ముఠా, చేపల పెంపకంలో చచ్చిన కోళ్లను,కోళ్ళ వ్యర్థాలను మేతగా ఉపయోగిస్తూ లాభాల కోసం ప్రజల ప్రాణాలను పణంగా పెడుతోందని స్థానికులు పర్యావరణ వేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువులో మృతి చెందిన కోళ్లను వేయడం వలన ఆ కోళ్లలో ఉండే సాల్మొనెల్లా, ఈ.కోలి, క్యాంపిలో బాక్టర్ వంటి బ్యాక్టీరియా నీటిలోకి చేరిచెరువులోని నీరు కలుషితం అవ్వటమే కాకుండా, చేపలలో విష౼పూరిత అవశేషాలు చేరే ప్రమాదం పెరుగుతుందని,ఆ నీటిని వినియో గించే గ్రామాల్లోని ప్రజలు జ్వరం, చర్మవ్యాధులు, జీర్ణకోశ సమస్యలతో ఇబ్బంది పడతారని, పశువులు, మూగజీవాలు






సైతం అనారోగ్యాల బారిన పడి మృతి చెందే అవకాశం ఉందని వైద్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రెండు రోజులఅబశ్రీశ్రీ క్రితం  తల్లాడ మండల శివార్లలోని  పాయపూర్ స్టేజీ సమీపంలో గల  వే బ్రిడ్జి వద్దకు అర్ధారాత్రి  చచ్చిన కోళ్లను భారీగా తరలిస్తున్న ఏపి 39యూఎల్ 6567 బోలేరో  వాహనాన్ని కొందరు యువకులు అడ్డుకుని ఇదేమిటి , ఎక్కడికి తరలిస్తున్నారు అని సదరు డ్రైవర్  ను ప్రశ్నించగా "చెరువులో చేపలకు అహారంగా వేయటానికి" తీసుకెళ్తున్నామన్న సమాధానంతో ఆగ్రహించిన యువకులు 100కి కాల్ చేసి పోలీసులకు సమాచారం అం దించారు. శుక్రవారం అర్ధరాత్రి స్టేషన్ కు వెళ్ళిన వాహనం 2లో

# 547 కోట్ల సైబర్ దోపిడి - సిపి సునీల్ దత్

- పైసా పైసా కూడబెట్టుకున్న సొత్తు దోపిడి
- సైబర్ క్రైమ్ లో విస్తుబోయే  అంశాలు.
- అంతర్జాతీయ స్థాయిలో లింకులు.
- 24 మందిపై కేసు నమోదు 18 మంది అరెస్ట్.
- క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న దర్యాప్తు.
- ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు.
- వెల్లడించిన ఖమ్మం సిపి సునీల్ దత్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

సైబర్ కేసులో ప్రమేయమున్న ఇంతటి వారైనా ఏ ఒక్కరిని వదిలిపెట్టేది లేదని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హెచ్చరించారు. ఇవాళ



సంచలం రేపిన సైబర్ కేసులో విస్తుబోయే విషయాలను సిపి సునీల్ దత్ వెల్లడించారు. ఇప్పటివరకు జరిగిన విచారణలో రూ. 547 కోట్లు మోసం జరిగినట్లు పోలీసులు గుర్తించారు. నిందితులైన వికాస్ చౌదరి, మనోజ్ కళ్యాణ్ మనోజ్ కళ్యాణ్ 2లో

# సిపిఐలో 167 కుటుంబాలు చేరిక

-పోరాటాలు, ఉద్యమాల ఫలితంగానే జానాధారణ పొందుతున్న సిపిఐ,పేదల కష్టాలు, కన్నీళ్లు గుర్తించేది ఎర్ర  జెండానే
-సీపీఐ శత వసంతాల ముగింపు భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి,-ఎన్నికలవేళ డబ్బు సంచులతో వచ్చే పార్టీలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
-ఎమ్మెల్యే కూనంనేని సహకారంతో పాల్వంచను మరింత అభివృద్ధి చేసుకుందాం,
-పాల్వంచ బస్తీల అభివృద్ధి సిపిఐతో కార్పొరేటర్లతోనే సాధ్యం
-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే  సాబీర్ పాషా



# ఇంటి పేరుతో కాదు పనితో గుర్తింపు

-అశ్వారావుపేట రాజకీయాల్లో బండి భాస్కర్ ప్రత్యేక అధ్యాయం



**అశ్వారావుపేట ఆర్‌సి,సూర్య**

**(మేజర్ న్యూస్)-**

అశ్వారావుపేట మండల రాజకీయాల్లో "బండి భాస్కరు అనే పేరు ప్రత్యేక పరిచయం అవసరం లేని స్థాయికి చేరుకుంది. పార్టీ ఏదైనా, భావజాలం ఏదైనా తనకంటూ ఒక స్వతంత్ర గుర్తింపును నిర్మించుకున్న అరుదైన యువనేతగా ఆయన నిలిచారు. ముఖ్య ంగా యువతలో ఏర్పడిన అభిమానమే ఆయన రాజకీయ ప్రయాణానికి బలమైన మూలధనం అని చెప్పవచ్చు.



-రాజకీయ వారసత్వరౌ కానీ వారసుడిగా కాదు

బండి భాస్కర్ రాజకీయ నేపథ్యం గణనీయమైనది. ఆయన తండ్రి బండి పుల్లారావు అశ్వారావుపేట మండల రాజకీయాల్లో ఎన్నో దశాబ్దాలుగా కీలక నేతగా గుర్తింపు పొందిన వ్యక్తి. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలం నుంచే జిల్లాలో తుమ్మల కుటుంబంతో సన్నిహిత సంబంధాలు



కొనసాగించిన నేతగా పుల్లారావుకు పేరు ఉంది. చంద్రబాబు నాయుడు హయాంలో టీడీపీ ప్రభుత్వ కాలంలో కూడా అశ్వారావుపేట మండలంలో పార్టీ వ్యవహారాలను ముందుండి నడిపించిన కీలక నాయకుడిగా ఆయన సేవలందించారు.కాలానుగుణంగా మారిన రాజకీయ పరిస్థితుల్లో, కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన పుల్లారావు, అశ్వారావుపేట మండల అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి పార్టీ బలోపేతానికి కృషి చేశారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వ రరావుతో కలిసి కాంగ్రెస్ పార్టీలోకి రావడం ద్వారా తన రాజకీయ ప్రయాణాన్ని కొనసాగించారు.అయితే ఇంతటి ఘన చరిత్ర కలిగిన తండ్రి ఉన్నప్పటికీ, "తండ్రి పేరు చెప్పుకుని 2లో

# ఇంటి పేరుతో కాదు పనితో గుర్తింపు







మొదటిపేజీ తరువాయి

రాజకీయ గుర్తింపు తెచ్చుకోవాలి" అనే ఆలోచన బండి భాస్కర్ ఎప్పుడూ చేయలేదు. అదే ఆయనను ప్రత్యేకంగా నిలబెట్టిన అంశం.

**-సొంత ఇమేజ్ తోనే ప్రజల్లో గుర్తింపు**

రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేకమైన శైలిని, ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకోవాలనే సంకల్పంతో బండి భాస్కర్ ముందుకు సాగారు. మాటల కంటే పనికి, ప్రచారాల కంటే ప్రజల మధ్య ఉండటానికి ఆయన ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు.గ్రామ స్థాయిలో సేవా కార్యక్రమాలు, యువతను కలుపుకునే కార్యక్రమాలు, సామాజిక సమస్యలపై స్పందన ఇవన్నీ ఆయన రాజకీయ పునాదిని బలపరిచాయి.

**-మంత్రి తుమ్మల అనుంగ శిష్యుడిగా గుర్తింపు**

మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు అనుంగ శిష్యుడిగా గుర్తింపు పొందిన బండి భాస్కర్, అశ్వారావుపేట రాజకీయాల్లో కీలక భూమిక పోషిస్తున్న యువ కాంగ్రెస్ నేతగా ఎదిగారు. పార్టీ మారినా, పరిస్థితులు మారినా తన రాజకీయ విలువలను, ప్రజలతో ఉన్న అనుబంధాన్ని మాత్రం ఆయన వదల్లేదు.ప్రస్తుత రాజకీయాల్లో అరుదుగా కనిపించే విషయం యువతను నేరుగా ఆకట్టుకునే నాయకత్వం. ఆ లోటును కొంతవరకు పూరిస్తున్న నాయకుడిగా బండి భాస్కర్ కనిపిస్తున్నారు. అధికారం కోసం కాకుండా, ప్రజల విశ్వాసం కోసం పనిచేసే నాయకత్వ శైలి ఆయనకు ప్రధాన బలం.

**-నమ్ముకున్న కార్యకర్తలకు కొండంత అండ**

అశ్వారావుపేట మండల రాజకీయాల్లో బండి భాస్కర్‌కు ఉన్న ప్రధాన బలం ఆయన ప్రజలతో, ముఖ్యంగా తన అనుచరులతో కలిగిన వ్యక్తిగత అనుబంధం. ఎవరికైనా కష్టం వచ్చినప్పుడు "ఎవరిని అడగాలి?" అనే ప్రశ్నకు ముందుగా వినిపించే పేరు బండి భాస్కర్‌దే కావడం, ఆయన రాజకీయ ప్రయాణానికి ఉన్న నమ్మకానికి నిదర్శనం.తన అనుచరులకు ఏ చిన్న సమస్య వచ్చినా, ఏ సంక్షోభం ఎదురైనా సాధ్యమైనంతలో ముందుండి ఆదుకోవడమే ఆయన శైలి. సహాయం కోసం ఎవరు వచ్చినా నిరాకరించకుండా, పరిస్థితిని అర్థం చేసుకుని తోచినంత సాయం చేస్తాడనే పేరు సమాజంలో బలంగా నెలకొంది. ఈ లక్షణమే ఆయనను సాధారణ నాయకుడి కంటే భిన్నంగా నిలబెడుతోంది.

**-కార్యకర్తలే పునాది**

రాజకీయాల్లో మాటలకంటే పనికి విలువ ఇచ్చే నాయకుడిగా బండి భాస్కర్ గుర్తింపు పొందుతున్నారు. పార్టీ కార్యక్రమాల సమయంలో కేవలం వేదికలపై కనిపించడమే కాకుండా, తెర వెనుక జరిగే ఏర్పాట్లలో చురుకుగా పాల్గొంటూ కార్యకర్తలకు అండగా నిలుస్తారు. ఇదే కారణంగా ఆయన చుట్టూ ఒక నమ్మకమైన కార్యకర్తల వలయం ఏర్పడింది.

**-మంత్రి తుమ్మల కార్యక్రమాలకు కీలక భూమిక**

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిర్వహించే పార్టీ సమావేశాలైనా, రాజకీయ పర్యటనలైనా, ప్రజా కార్యక్రమాలైనా అవి సజావుగా సాగేందుకు బండి భాస్కర్ చేసే కృషి గణనీయమని రాజకీయ వర్గాలు అంటున్నాయి. కార్యక్రమం విజయవంతం కావాలంటే అవసరమైన సమన్వయం, కార్యకర్తల ఉత్సాహం, స్థానిక స్థాయిలో ఏర్పాట్లు ఈ మూడు అంశాల్లో ఆయన పాత్ర కీలకంగా మారుతోంది.ప్రత్యక్షంగా వేదికపై కనిపించకపోయినా, కార్యక్రమం వెనుక ఉన్న శ్రమలో బండి భాస్కర్ పేరు తప్పక వినిపించే పరిస్థితి ఏర్పడింది.

**-నిస్వార్థ సేవే రాజకీయ మూలధనం**

ప్రస్తుత రాజకీయాల్లో వ్యక్తిగత లాభాలు, పదవులపై దృష్టి ఎక్కువగా ఉండే సమయంలో---నిస్వార్థ సేవా గుణంతో రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటున్న నాయకులు అరుదు.

ఆ అరుదైన కోవలోకి బండి భాస్కర్‌ను చేర్చుతున్నాయి ఆయన చర్యలే అనడంలో ఎలాంటి సందేహం లేదు.ఈ నేపథ్యంలో, ఇలాంటి నాయకులకు సరైన అవకాశాలు లభిస్తే పేద ప్రజలకు నిజమైన అండగా నిలుస్తారనే భావన ప్రజల్లో బలపడుతోంది. మాటల రాజకీయాల కంటే, మౌనంగా జరిగే సేవా రాజకీయాలే భవిష్యత్తులో ప్రజల విశ్వాసాన్ని గెలుస్తాయన్న అభిప్రాయం కూడా వినిపిస్తోంది.

## చేపలకు ఆహారంగా మృతిచెందిన కోళ్ళు

మొదటిపేజీ తరువాయి

ఎటువంటి కేసు నమోదు కాకుండా చివరికి చచ్చిన కోళ్ళను పూడ్చుమని ఆదేశించకుండా శనివారం మద్యాహ్నం కొందరు రాజకీయ నాయకుల సిఫార్స్ తో బయటకు వచ్చింది.దారుణం ఏమిటంటే ఆ కోళ్ళను తర్వాత కల్లూరు మండలంలోని కొన్ని చెరువులలో చేపలకి ఆహారంగా వేసినట్టు సమాచారం. ఇది చట్ట అమలు వైఫల్యానికి నిదర్శనం కాకపోతే ఏమిటిని పర్యావరణ వేత్తలు ప్రశ్నిస్తున్నారు.మృత జంతు వ్యర్థాల రవాణా, వినియోగం, నియంత్రిత, నిషేధిత చర్యలుపశుసంవర్ధక, మత్స్య, కాలుష్య నియంత్రణ నిబంధనలు స్పష్టంగా ఉన్నా అవి పేపర్లకే పరిమితం కావటం మాఫియాకు అండగా మారుతుంది. చెరువుల నిర్వహణ, మేత నాణ్యతపై మత్స్యశాఖ తనిఖీలు లేకపోవటం, ప్రజల ఫిర్యాదులు ఉన్నా కేసు నమోదు కాకపోవటం పలు అనుమానాలకు తావిస్తుంది.కాలుష్య నియంత్రణ మండలి నీటి నమూనాల పరీక్షలు జరపి చెరువులో జలా లపై జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు తక్షణమే బాద్యులపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి క్రిమినల్ కేసులు నమోదు చెయ్యాలని పర్యావరణ వేత్తలు కోరుతున్నారు.ఈ విషయంపై తల్లాడ ఎస్ఐని ఫోన్ లో సంప్రదించటానికి ప్రయత్నించగా ఫోన్ అందుబాటులోకి రాలేదు.

## 547 కోట్ల సైబర్ దోపిడి - సిపి సునీల్ దత్





మొదటిపేజీ తరువాయి

అనుచరుల బ్యాంక్ అకౌంట్ లను పోలీసులు పరిశీలించగా విస్తుబోయే అంశాలు వెల్లడ య్యాయి. ఆదివారం వివం బంజర్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సీపీ సునీల్ దత్ సైబర్ కేసు వివరాలను వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ... సైబర్ దోపిడీకి సహకరించిన 18 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. సత్తుపల్లి కి చెందిన పొట్రూ మనోజ్ కళ్యాణ్, ఉడతనేని వికాస్ చౌదరి అండ్ ముఠా కోట్లలో దోపిడీ చేసినట్లు విచారణలో తేలిందని అన్నారు. పోట్రూ మనోజ్ కళ్యాణ్ బ్యాంకు ఖాతాలో 114.18 కోట్లు, భార్య మేడ భానుప్రియ బ్యాంకు ఖాతాలో 45.62 కోట్లు, మనోజ్ కళ్యాణ్ బామ్మర్ది మేడా సతీష్135.48 కోట్లు, బ్రిమిడాల నాగలక్ష్మి ఖాతాలో 81.72 కోట్లు, కరీంనగర్ కు చెందిన తాటికొండ రాజు అనే వ్యక్తికి చెందిన నరసింహ కిరాణా అండ్ డైరీ ఖాతాలో 92.5 కోట్లు, భరత్ అనే నేను వికాస్ చౌదరి ఖాతాలో 80.41 కోట్లు, లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. సత్తుపల్లి పరిషత్ గ్రామాలకు చెందిన యువకులను ఉద్యోగాల పేరిట పిలిపించి వారికి ఉద్యోగం ఇచ్చి వారితో ప్రముఖ బ్యాంకులలో ఖాతాలు తెరిపించి ఆయా అకౌంట్లో కరెన్షియల్ను తీసుకుని ఇందులు కోట రూపాయల సైబర్ క్రైమ్ నేరాల సొత్తును జమ చేయడానికి వినియోగించారని అన్నారు. ఈ నేరస్తులు అంతర్జాతీయ సైబర్ క్రైమ్ నేరస్థులతో జతకట్టి విదేశాలలో కాల్ సెంటర్ నిర్వహిస్తూ వాటి ద్వారా దేశంలో పౌరులకు పెట్టుబడి, బెట్టింగ్, షేర్ మార్కెట్లో పెట్టుబడులు, క్రిప్టో కరెన్సీ, ట్రేడింగ్ పేరుతో మోసగించారని తెలిపారు. వారి అకౌంట్లో ఉండే డబ్బులు ఖాళీ చేయడం జరుగుతుందని తెలిపారు.

సైబర్ క్రైమ్ ద్వారా వచ్చిన సొత్తును ఏజెంట్ల ద్వారా బ్యాంకు అకౌంట్ లోకి బదలాయించేవారు. తర్వాత ఇట్టి సొమ్మని కొన్ని కరెంట్ అకౌంట్ లో మార్చి తమ పర్సనల్ అకౌంట్ లోకి అటు డబ్బులు చేర్చి యూఎస్ డాలర్లు, క్రిప్టో కరెన్సీ రూపంలోకి మార్చినట్లుగా తేలిందని తెలిపారు. మొదట ప్రొటు ప్రవీణ్ను అరెస్టు చేసి కోర్టులో హాజరపరిచామని అన్నారు. క్షేత్రస్థాయిలో కేసు దర్యాప్తు కొనసాగుతుందని నిందితులు ఎవరైనా ఉపేక్షించేది లేదని సిపి హెచ్చరించారు. సైబర్ నేరగాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని అత్యాశకు పోయి కేసుల్లో ఇరుక్కోవద్దని సూచించారు. ఈ సైబర్ నేరాల రాకెట్ లో నిందితులకు సహకరించినందుకు గాను సదాశివపాలెం, సీతారామ పురం, రామానగరం, తుమ్మూరు గ్రామాలకు చెందిన జుజ్జునూరి శివకృష్ణ, వడ్లమూడి నరేంద్ర, మల్లాది శివ, సాదు పవన్ సందీప్, సాదు సంధ్య, సాదు లేఖలను అరెస్ట్ చేశారు. అదేవిధంగా లింగపాలెం గ్రామానికి చెందిన జొన్నాదుల తిరుమల, కందుకూరి మణికంఠ, తన్నీరు మహేష్, గొల్లమూడి నాగ ముకేష్, కంచి పోగు శ్రీనివాస్, రాయల అజయ్ కుమార్, రాయల గోపి, పళ్ళ గణేష్, రాయల గోపీచంద్, కందుకూరి జగదీష్, కరీంనగర్ చెందిన తాటికొండ రాజులను అరెస్ట్ చేశారు. ఈ కేసులో కోట్రు ప్రవీణ్ ని ఇప్పటికే అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు సిపి శ్రీనివాస్ తెలియజేశారు. పైసా పైసా కూడబెట్టుకుని పిల్లల భవిష్యత్తు కోసం దాచుకున్న సొమ్మని మోసానికి పాల్పడి దోపిడీ చేశారని అట్టివారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గత నెల 24వ తేదీన సత్తుపల్లి మండలం తుంబూరు చెందిన మోదుగ సాయికిరణ్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగిందని సిపి సునీల్ దత్ వివరించారు.

# సిపిఐలో 167 కుటుంబాలు చేరిక

మొదటిపేజీ తరువాయి

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-పేదల కష్టాలు, కన్నీళ్లు గుర్తించేది ఎర్ర జెండానే అని లిసిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషాలి అన్నారు. ఆదివారం పట్టణ పరిధిలోని శ్రీనివాస బంజారా కాలనీలో సిపిఐ, ప్రజాసంఘాలో 167 కుటుంబాలు చేరారు.ఈ సందర్భంగా ఎర్పాటు చేసిన చేరికల సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని సిపిఐలో చేరిన వారికి కండవ లు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాటాలు, ఉద్యమాల ఫలితంగానే సిపిఐ జానాధారణ పొందుతుందని అన్నారు. పాల్వంచ బస్తీల అభివృద్ధి సిపిఐ తోనే సాధ్యంనీ, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వాలపై పోరుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరుతున్నవారు సిపిఐ, అనుబంధ ప్రజాసంఘాల బాధ్యతలు తీసుకొని ప్రజా సమస్యల పరిష్కరంకోసం కృషి చేయాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి అవసరమైతే పోరాటాలు నిర్వహించాలని సూచించారు. కార్యకర్తలు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రజాక్షేత్రంలో ఉంటూ సేవలందించే పార్టీలనే ప్రజలు ఆదరిస్తారని, సిపిఐ సేవలను గుర్తించి ఇటీవల వందలాదిమంది వివిధ పార్టీల నుంచి సిపిఐలో చేరారని, వారి నమ్మకానికి అనుగుణంగా సమస్యల పరిస్కారంకోసం కృషిచేస్తామని అన్నారు. ప్రజా సమస్యల పరిస్కారమే సిపిఐ ఏకైక అజెండా అని అందుకోసం ఎలాంటి త్యాగానికైనా వెనుకాడబోమని స్పష్టం చేశారు. స్థానిక శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్వంచ అభివృద్ధికి నిత్యం కృషి చేస్తూ కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చూపిస్తున్నారని, మరింత అభివృద్ధి చేసుకోవటానికి ప్రత్యేక గ్రాంట్లు కోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపారని తలిపారు. గత 20 సం.లుగా ఎన్నికలు లేక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న పాల్వంచను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు



కార్పోరేషన్ ఎన్నికలు తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుదే అని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా వీసంశెట్టి పూర్ణచంద్రరావు ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు వీ పద్మజ, డీ సుధాకర్, ఇట్టి వెంకట్రావు, శనగారపు శ్రీనివాసరావు, ఎస్ఏ రెహమాన్, బీవీ సత్యనారాయణ, ఆదినారాయణ, నాగమణి, కరీం, ఆలకుంట శోభన్, సిలువేరు చంద్రకళ, అశు బత్తుల రాణి, కమ్మ చెచ్చు రాంబాబు, ఎస్.కె రహీం, మద్దినేని పద్మ, మేల శ్రీను, నారా పోగు నాగరాజు, జెడ్ పెట్ మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# వాసవి క్లబ్ వనితా క్రౌన్ ఆధ్వర్యంలో సంక్రాతి ముగ్గుల పోటీలు



**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్‌న్యూస్)–**
సంక్రాంతి ఉత్సవాల లో భాగంగా స్థానిక ఆమ్ బజార్ లోని ఉమా గణపతి శివాలయం ప్రక్కన గల గ్రంధాలయం ఖాళీ స్థలంలో ముగ్గుల పోటీలను వాసవి క్లబ్, వాసవి క్లబ్ వనితా క్రౌన్ అధ్యక్షురాలు కటకం అలేఖ్య, ప్రధాన కార్యదర్శి రాచర్ల వాణి, కోశాధికారి సముద్రాల ఉషారాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఉదయం నుండే మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని రంగు రంగుల ముగ్గులతో సంక్రాతి పండుగ గొప్ప తనం ఉట్టిపడేలా ముగ్గులు వేసి ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ వి 106 ఏ గవర్నర్ ప్రొగ్. గోల్డెన్ స్టార్ కే.సీ.జీఫ్ చారుగుండ్ల శ్రీనివాసరావు రావు పాల్గొన్నారు. ముగ్గుల న్యాయ నిర్ణేతలుగా ఇల్లందు లోని ప్రముఖ వైద్యులు అయితా సిందూరి, అయితా మాధురి, ప్రియాంక పాల్గొన్నారు.ముగ్గుల ప్రథమ ద్వితీయ, తృతీయ బహుమతులే కాకుండా కన్సలేషన్ బహుమతులు మరియు పాల్గొన్న ప్రతీ ఒక్కరికి పార్టిసిపేటెడ్ బహుమతులను కూడా ఇవ్వడం జరిగినది. విజేతలుగా మొదటి బహుమతి నాళ్ల నందిని, ద్వితీయ బహుమతి వర్షిణి బేబీ, తృతీయ బహుమతి వి. రమాదేవి లు గెలుపొందారు.

**-పిల్లల కు పతంగుల పంపిణి**



వాసవి క్లబ్ ఇల్లందు అధ్యక్షుడు కటకం సత్యేందర్, ప్రధాన కార్యదర్శి తీర్థాల నాగరాజు కోశాధికారి బోనగిరి రమేష్ ఆధ్వర్యంలో చిన్నారులకు పతంగులు, దారాలు మరియు బిస్కెట్ పాకెట్స్ పంపిణిని చేసారు ముగ్గుల పోటీ అనంతరం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.చిన్నారులు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని కేరింతల నడుమ పతంగులు తీసుకున్నారు.ముగ్గుల పోటీ తో మహిళలు తరువాత చిన్నారులకు పతంగుల పంపిణి కార్యక్రమాలతో ఉమా గణపతి శివాలయం పండుగ వాతావరణం షోభించుకుంది.ఈ కార్యక్రమ లో ఐ.పీ.సీ ఆఫీసర్ లు అర్వపల్లి రాధకృష్ణ, వ్యామసాని జనార్దన్, డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ చంద్రుపట్ల రోశయ్య, యెలుగురి మధుబాబు, సైఫా రాజశేఖర్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, జోన్ చైర్మన్ బోనగిరి రవికిరణ్, భద్రాచలం వాసవి క్లబ్ ప్రెసిడెంట్ వనమా కిరణ్, కార్యదర్శి సంతోష్ మరియు విజేతలకు బహుమతుల స్పాన్సర్స్ నాగమళ్ళ జయశంకర్, ఓబిలిశెట్టి వెంకటేశ్వర్లు, యాముసాని నవీన్ మరియు వాసవి క్లబ్ సభ్యులు కండె రమేష్, తాటిపల్లి సుబ్బారావు, గౌరీశెట్టి కృష్ణ, జంగాల హరీష్, సముద్రాల నరేష్, అర్వపల్లి రాజేష్, గౌరీశెట్టి విజ్ఞాన్, గందే సురేష్, కొత్తకుండ్ల కుమార్, పుల్లకశీద సుబ్బారావు, అర్వపల్లి విజయలక్ష్మి, యెలుగురి జయశ్రీ, కండె సావిత్రి, యెలగందుల కమల, బోనగిరి కల్పన, యాముసాని పావని, ప్రాబోలు స్వాతి, యెలుగురి హేమ, జంగాల రాజి, గౌరీశెట్టి లావణ్య, పొద్దుటూరి సుమ, అర్వపల్లి కుమారి, నాగమళ్ళ సాహితి, గుండా లలిత తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–**
వడ్డే ఓబన్న 119 వ జయంతి వేడుకలను భద్రాచలం పట్టణంలో మార్కెటింగ్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బందారు నాగేశ్వరరావు అధ్యక్షత వహించగా ముందుగా వడే ఓబన్న విగ్రహానికి భద్రాచలం తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వరరావు, భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక డివిజన్ అధ్యక్షులు బొలిశెట్టి రంగారావు 14 వార్డ్ నెంబరు ఇలమల అశోక్, 19వ వార్డు నెంబరు తుర్రం మహేష్, భద్రాచలం వడ్డెర సంఘం నాయకులు బందారు రమణయ్య, బత్తుల తిరుపతయ్య, భత్తు ల నరసింహులు, బత్తుల ఎరుకలయ్య, చల్లా రమణయ్య, గుంజి చెన్నకేశవులు, దండి రామకృష్ణ, బందారు వెంకటరావు, బత్తుల రామారావు, చంద్రగిరి శీను, ఉప్పు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన తోట దేవిప్రసన్న

**–మర్యాద పూర్వకంగా కలిసిన ఎ.ఐ.సి.సి నేషనల్ కోఆర్డినేటర్**



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–**
కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షురాలిగా నియమితులైన తోట దేవిప్రసన్నను ఎ.ఐ.సి.సి నేషనల్ కోఆర్డినేటర్ ఎల్.కృష్ణ ఆదివారం స్థానిక బస్టాండ్ సమీపంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జిల్లా పార్టీ అభివృద్ధి, కార్యకర్తల సమీకరణ, రాబోయే ఎన్నికల కార్యక్రమాల ప్రణాళిక పై చర్చించారు. ఈ సందర్భంగా దేవిప్రసన్న మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన పై ఉంచిన విశ్వాసానికి పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు కల్లెం కోటి రెడ్డి, ఏనుగుల అర్జున్ రావు, ఎం.డి ఖజా గౌస్ మొయినుద్దీన్, సుజాతనగర్ శేఖర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిఐ రవీందర్ సేవలు ఎనలేనివి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–**
గుండాల పోలీస్ స్టేషన్‌లో సుమారు రెండున్నర సంవత్సరాలు విధులు నిర్వర్తించి అన్ని వర్గాల ప్రజల మన్ననలను పొంది బదిలీపై గార్ల, బయ్యారం సీఐగా వెళుతున్న సిఐ లోడిగ రవీందర్ సేవలు ఎనలేనివని వ్యక్తులు అన్నారు. ఆదివారం గుండాల ప్రెస్ క్లబ్, గ్రామస్తుల ఆధ్వర్యంలో బదిలీపై వెళ్తున్న సిఐ లోడిగ రవీందర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ రవీందర్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సహకారంతో తాను విధులు నిర్వర్తించానని ఈ ప్రాంత ప్రజల సహకారం మరువలేనిదని ఎక్కడ విధులు నిర్వర్తించిన తన మనసులో గుండాలకు ఒక ప్రత్యేక స్థానం ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా తన సేవలను గుర్తించి ఇంత ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన వారందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుండాల సర్పంచ్ కోరం సీతారాములు, ప్రముఖ వ్యాపారస్తులు మానాల వెంకటేశ్వర్లు, తిరుకోళ్లూరి వెంకటేశ్వర్లు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యాసారపు తిరుపతి, కోడూరి శ్యామ్, సోలం సతీష్, రేసు ఎల్లయ్య, గడ్డం లాలయ్య, ఈసం కృష్ణ, మాచర్ల రంజిత్, కోడూరి పాపాచారి, తవిడిశెట్టి నాగరాజు, యాసారపు యాకయ్య, మహమ్మద్ యాకూబ్, మార్త రామకృష్ణ, గడ్డం నారాయణ, భాస్కరాచారి, దడిగల శ్రీను, గడ్డం వీరన్న, మానాల శ్రావణ్, గౌరీశెట్టి శరత్, మానాల ఉపేందర్, వాగబోయిన రమేష్, షాహిద్, కుమార్, పోలీస్ సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఐద్వా ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు



**ఇల్లందు ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)–**
ఐద్వాని ఆధ్వర్యంలో స్థానిక వినోబా భావే కాలని, స్టాలిన్ నగర్ ఏరియాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గులపోటీలను నిర్వహించారు.ఐద్వా అఖిల భారత మహాసభలు ఈ నెల 25నుండి హైదరాబాద్ లో ప్రారంభం కానున్న సందర్భంగా తొలుత ఐద్వా జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం సీఐ టీయూ వార్డు కమిటీ వేసి అనంతరం సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు కల్లేపల్లి హమ్మీ కుమార్ జ్ఞాపకార్థం ముగ్గులపోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొన్న వారికి సిఐటీయు జిల్లా నాయకురాలు కల్లేపల్లి, ప్రైజులు స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమం లో ఐద్వా జిల్లా నేత ఆలేటి సంధ్య, కడారి వెంకటమ్మ, దేవులపల్లి సోమలక్ష్మి,యాకమ్మ పాల్గొని మాట్లాడారు.బహుమతులను మాజీ వార్డు కౌన్సిలర్ అంకెపాక నవీన్ కుమార్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆలేటి కిరణ్ కుమార్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ నబి, చెంచల వెంకన్న, ఆలేటి చిన్ని,రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత- ఎస్.జె.కె. అహ్మద్



**పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్)–**
ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్ అన్నారు. ఆదివారం పాల్వంచ పట్టణ పరిధి 7వ డివిజన్ వనమా కాలనీలో నెలకొనియున్న శ్రీశ్రీశ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి ధర్మపీఠ క్షేత్రం పీఠాధిపతి గురు స్వామి అచ్చయ్య నాయక్ ఇరుముడి కార్యక్రమ మహోత్సవం గుడి కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్.జె.కె. అహ్మద్ మాట్లాడుతూ దైవ కార్యక్రమాలు విశ్వశాంతికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు. ప్రజలందరూ ఆనందంగా, ప్రతి ఇల్లు సిరి సంపదలతో ఉండాలని ఆ భగవంతుడిని వేడుకున్నారు. అనంతరం అయ్యప్ప శబరి యాత్రకు బయలుదేరుతున్న గురు స్వామి అచ్చయ్య నాయక్‌ను ఆయన సన్మానించారు.అనంతరం అచ్చయ్య నాయక్ మాట్లాడుతూ ఆలయం వ్యవస్థాపక సమయంలో సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఆ అయ్యప్పస్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆయన ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో స్థానికులు సక్రూ నాయక్, నరేష్, సురేష్, చిట్టిబాబు, రాజు, బంగారి, సక్కుబాయి, అనిత, దేవి, మనీ, సునీత, చందు, మౌనిక, సాయి, గమ్మి, భూలక్ష్మి, హైమావతి, అశోక్, ప్రసాద్, ప్రియాంక, జ్యోతి, జూలియా, సరోజ, తేవ్యా, భూక్య చిన్న, కృష్ణ, స్వాతి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ

**- ప్రకాశం స్టేడియంలో జరిగే పోటీల్లో మహిళల అధిక సంఖ్యలో పాల్గొనాలి**

**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవి ప్రసన్న, ఐఎన్ టి యూసి నేత రజాక్**

**- విజేతలకు బహుమతులు అందించనున్న మంత్రి పొంగులేటి, ఎంపీ రామసహాయం**

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-**

భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ, రెవిన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం కొత్తగూడెం ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం 4 గంటల నుండి కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ముత్యాల ముగ్గుల పోటీ నిర్వహిస్తున్నట్టు భద్రాద్రి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు దేవిప్రసన్న తెలిపారు. ఆదివారం ప్రకాశం గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 33 డివిజన్ ల నుండి భారీ ఎత్తున మహిళలు పాల్గొంటారని, విజేతలకు రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసహాయం రఘు రాంరెడ్డి బహుమతులు అందిస్తారని వారు తెలిపారు. 1వ బహుమతి రూ. 30వేలు , 2వ బహుమతిరూ. 25వేలు, 3వ బహుమతి రూ. 20వేలు, 4వ బహుమతి రూ. 15 వేలు, 5వ బహుమతి రూ. 10వేలు, కన్సోలేషన్ బహుమతులు ఐదుగురికి రూ. 5 వేలు చొప్పున అందించనునట్లు పేర్కొన్నారు. ఇవే కాక ముగ్గుల పోటీలో పాల్గొనే ప్రతి ఒక్కరికి ఆకర్షణీయమైన బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. పోటీలో పాల్గొనే వారు సొంతంగా ముగ్గులు, రంగులు తెచ్చుకోవాలన్నారు. కేవలం 1 గంటలోనే ముగ్గు వేయాలని విజేతల ప్రకటన అంతిమ నిర్ణయం జడ్జిలదేనని తెలిపారు. ఇప్పటికే ఈ పోటీలకు పేర్లను నమోదు చేసుకుంటున్నారన్నారు. పోటీల ప్రారంభ సమయానికి ముందు వరకు కూడా పేర్లను నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. వివరాలకు ఈ కింద ఉన్న నెంబర్లను సంప్రదించాలన్నారు.ఈ సమావేశంలో ఐఎన్టీయుసి వైస్ ప్రెసిడెంట్స్ ఎండి రజాక్, పితాంబరం, రైల్వే బోర్డు సభ్యులు వై శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ రాంబాబు, మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు కరీం పాషా, ఓబీసీ వెంకట్ యాదవ్, మహిళ నాయకురాళ్లు ఆకునూరి సుప్రియ, హైమావతి, రమాదేవి, పుష్పలత, అమడగాని రాజకుమారి, రుక్మిణి, తదితరులు పాల్గొన్నారు.





# ఒంటరితనం భరించలేక ఉరి వేసుకుని వ్యక్తి బలవన్మరణం

**-భార్యతో మనస్పర్థల కారణంగా 6 ఏళ్లుగా విడిగా ఉంటున్న నాగరాజు**

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)-**



ఒంటరితనం భరించలేక మనస్థాపంతొ ఓ వ్యక్తి తన వ్యవసాయ పొలంలో చెట్టుకు ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడిన ఘటన మండలంలొని సూరారం గ్రామ ంలో జరిగింది . జూలూరుపాడు ఏఎస్సై గజ్జల శ్రీనివాసరావు సంఘటనా వివరాలను వెల్లడించారు. సూరారం గ్రామానికి చెందిన బానోత్ నాగరాజు (38) అనె వ్యక్తి అతని భార్యకు మనస్పర్ధలు రావడంతొ సుమారు 6 సంవత్సరాలుగా విడిగా ఉంటున్నారని తెలిపారు. నాగరాజు కు ఉన్న వ్యక్తిగత సమస్యలు, ఒంటరితనాన్ని భరించలేక తీవ్ర మనోవేదనకు గురై ఆదివారం ఉదయం ఐదున్నర గంటల సమయంలో సూరారం గ్రామ శివారున గల అతని వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య కు పాల్పడ్డాడని ఏఎస్సై తెలిపారు. మృతుడు నాగరాజు కు ఇద్దరు పిల్లలు బాబు, పాప ఉన్నారు.తన కుమారుడు నాగరాజు మరణంపై అనుమానం ఉందని మృతుడి తల్లి బానోత్ జమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఏఎస్సై తెలిపారు.

# దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఇల్లందు సీఐ టి. సురేష్**

**ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్) -**



సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామాలకు, ఇతర ప్రాంతాలకు పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రయాణాలు చేస్తున్న నేపథ్యంలో ఇళ్లలో దొంగతనాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని తాటిపాముల సురేష్ తెలిపారు. పండుగ సెలవుల సమయంలో ఇళ్లు ఖాళీగా ఉండటాన్ని ఆసరాగా చేసుకుని దొంగలు చోరీలకు పాల్పడే అవకాశాలు ఉన్నాయన్నాయని, ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే వారు భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. విలువైన నగలు, నగదు ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరచాలని తెలిపారు.సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.పండుగ సందర్భంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. పట్టణాలు, గ్రామాల్లో పెట్రోలింగ్‌ను పెంచడంతో పాటు, ఖాళీ ఇళ్లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రజలు సహకరిస్తే దొంగతనాలను పూర్తిగా నివారించవచ్చని పోలీసులు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# ఘనంగా ఆదివాసి కొండరెడ్ల సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-జెండా ఆవిష్కరించిన వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు ముర్ల రమేష్ రెడ్డి**

**భద్రాచలం ఆర్‌సి,సూర్య (మేజర్‌న్యూస్)-**



ఆదివాసి కొండరెడ్ల సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు భద్రాచలంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదివాసి కొండరెడ్ల సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు ముర్ల రమేష్ రెడ్డి మాట్లడుతూ సంఘం ఆవిర్భావం నుండి నిరంతరం కొండరెడ్ల అభ్యున్నతికోసం కృషి చేసిందన్నారు.భవిశ్యత్తులో జాతి అభివృద్ధికోసం కొండరెడ్లు ఉద్యమించాలని పిలుపు ఇచ్చారు. ఆదివాసుల హక్కులు, చట్టాల అమలకోసం ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలని డిమండ్ చేసారు. కొండరెడ్లకు విద్య , ఉద్యోగ రంగాలలో ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని డిమండ్ చేసారు. అందుకు ప్రజాప్రతినిధులు కృషిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కథల రామిరెడ్డి, చిప్పల కొమ్మిరెడ్డి, వేట్ల ముత్యాలరెడ్డి,బొల్లు వెంకటేశ్వర రెడ్డి , గుఱుగుంట్ల బాబురెడ్డి,ముర్ల కనకారెడ్డి, సూట్రు రామరావు రెడ్డి, రాజిరెడ్డి, పూసుకుంట సర్పంచ్ రాజరెడ్డి, రెడ్డిగూడెం ఉపసర్పంచ్ ఉమ్మలా దూర్గారెడ్డి, రాజరెడ్డి, నడపల సొమరాజురెడ్డి, వేట్ల శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు పొంగులేటి యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**-ప్రతి ఒక మహిళా పాల్గొని విజయవంతం చేయాలి**

**- కాంగ్రెస్ నేతలు కనుకుంట్ల, తూము**

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-**





కొత్తగూడెం నియోజకవర్గ కేంద్రమైన కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో సోమవారం నిర్వాహించే ముగ్గుల పోటీలలో ప్రతి ఒక మహిళా పాల్గొని విజవంతం చేయాలని, కాంగ్రెస్ నేతలు కనుకుంట్ల కుమార్, తూము చౌదరి పిలుపు నిచ్చారు. దీనిలో భాగంగా ఆదివారం కొత్తగూడెం బూడిద గడ్డ లోని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కనుకుంట్ల నివాసంలో ఇతర కాంగ్రెస్ నేతలతో కలిసి ముగ్గుల పోటీ పోస్టర్లను ఆవిష్కరించారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో అనుసరించవలసినవిధానాలను కాంగ్రెస్ నేతలతో చర్చించారు.ఈ కార్యక్రమం లోకాంగ్రెస్ నేతలు ఎం.ఏ. రజాక్, కనుకుంట్ల వెంకటరమణ, పరమేష్, మదా శ్రీరాములు, ఎండీ. పాషా భాయ్, అక్బర్, సోమిరెడ్డి, మున్నా, షేర్, ఏసు రత్నం, బసాబోయిన శాంతి, భారతి, దుర్కి, లత, సమ్మయ్య, అనూష, మాదాసు మమత, సిహెచ్ రాజేశ్వరి, భాసీద్ ఖాన్, ఈసం సుశీల తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలకు రెడ్ క్రాస్ సొసైటీ చేయూత

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-**





ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం శాఖ ఆధ్వర్యంలో చర్ల మండలంలోని మారుమూలన ఉన్న చెన్నాపురం, ఎర్రంపాడు, గోరుకొండ, రాళ్ళాపురం గ్రామాలకు చెందిన 250 ఆదివాసీ కుటుంబాలకు 5 లక్షల విలువైన సామాగ్రిని ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చర్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు వర్మ, రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం శాఖ అధ్యక్షులు డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసీలకు మేలు చేసే సదుద్దేశంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగానే చర్ల మండలంలోని 250 కుటుంబాల ఆదివాసులకు సామాగ్రిని అందజేస్తున్నామన్నారు. ఆదివాసీలకు సహాయం చేస్తున్న రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులను అభినందించారు. అనంతరం ఆదివాసీలకు టార్పాలిన్ లు, దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వై సూర్యనారాయణ, జి రాజారెడ్డి, వేముల కామేశ్వరరావు, ఎస్ ఐ లు నర్సిరెడ్డి, కేశవ్, గ్రామ పటేల్ లు ముసికి సోమయ్య, మడకం నంద, ఎట్టి చిన్ని, ముసికి రాజయ్య, వి వెంకటేశ్వరరావు, ఆదినారాయణ, మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

# సాయి ప్రభత్ నగర్ 2 లో అంబరాన్నంటిన ముగ్గులు పోటీలు, సంక్రాంతి సంబురాలు






- ఏదులాపురం మున్సిపాలిటీ - నిండా ముగ్గుల తోరణాలు.
- ఆకట్టుకున్న బొమ్మల కొలువు -భోగి మంటలు, తెలుగింటి పిండి వంటలు, సాంప్రదాయ దుస్తులతో సందడే సందడి.
-గాలిపటాలు, చెరుకు గడలు, డు డూ బసవన్నలతో హుషారు.

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

సాయి ప్రభాత్ నగర్ 2 లో ముగ్గుల పోటీలు సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. భోగి, సంక్రాంతి, కనుమ సంబురాలు హెరీరెత్తాయి. నిండా ముగ్గుల తోరణాలు కనువిందు దేశాయి. బొమ్మల కొలువుతో చిన్నారులు: హుషారుగా గడిపారు. హరిదాసులు, డు డూ బసవన్నలతో అలరించారు. సాంప్రదాయ తెలుగింటి పిండి వంటలు తయారుచేసి అందరికీ పంచి ఆత్మీయ ఆనందాన్ని కలుగజేశారు. చీరకట్టు, పంచ కట్టులతో సాంప్రదాయ దుస్తుల్లో కలియ తిరుగుతూ హుషారుగా గడిపారు. పంట పొలాలలో రైతన్నలు నిర్వహిస్తున్న ప్రక్రియల సన్నివేశాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చెరుకు గడలు, మామిడి తోరణాలతో ఆవరణమంతా అలంకరించి సంక్రాంతి సంబురాలను నయనానందకరంగా నిర్వహించారు. వేడుకలతో కాలనీవాసులు మురిసిపోయారు. సాయి ప్రభాత్ నగర్ 1&2 నిర్వహించిన ముగ్గుల పోటీలలో మహిళలు పలు సామాజిక అంశాలపై వేసిన రంగవల్లులు ఆలోచింపచేసాయి. ఈ సందర్భంగా సాయి ప్రభాత్ నగర్ 1&2 ముఖ్య నేతలు తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి సంబురాలను మూడు రోజులపాటు నిర్వహించుకుంటున్నా ము మన్నారు. భోగి మంటలు అందరి జీవితాలలో నూతన ఉషస్సులను నింపుతున్నాయని సంక్రాంతి సంబురాలు తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిస్తున్నాయి అన్నారు . కనుమ పర్వదిన వేడుకలు అన్నదాతల జీవన నేస్తాల స్వాంతనను దశదిశలా చాటి చెప్పుతున్నాయని పేర్కొన్నారు. మూడు రోజులపాటు నిర్వహించే ఏకైక పర్వదినం సంక్రాంతి అందరి జీవితాలలో కొత్త వెలుగులు నింపుతున్నదని ప్రకృతి పరంగా కాలగమనం దక్షిణాయనం నుంచి ఉత్తరాయణం వరకు ప్రయాణిస్తూ సూర్యభగవానుడు మకర రాశిలోకి ప్రవేశించి నూతన కాంతులను అందించే ప్రస్థానం నవ ఉషస్సులను నింపుతుందని తెలియజేశారు. ముగులు పోట్టి లో మొత్తం 87 మహిళలు కాలనీవాసులు పాల్గొన్నారు. పోటీ లో ఫస్ట్ ప్రైజ్ -87 మర్పు ముత్యాల లావణ్య, సెకండ్ ప్రైజ్-శారదా, మూడవ ప్రైస్ -లక్ష్మి, నాలుగవ ప్రైజ్ -సౌజన్యతః కార్యక్రమంలో కొంకా స్వరూప్ చౌదరి,వజా శ్రీనివాసరావు, రాయల శ్రీనివాస్ రావు, వెంకటేశ్వరరావు, నాగమణి, బానోత్ దివ్య, హరి, ఎన్ఆర్ఐ పేరెంట్స్ నవీన్, పెదిని నాగేశ్వరావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, ధరావత్ శీను, నరసింహ రావు కమిటీ సభ్యులందరూ కూడా పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన ఎన్ ఎస్ ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం.

## -తాళంపాడు సర్పంచ్ అంబేద్కర్ పాల్గొన్నారు





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

గత ఏడు రోజులుగా తల్లంపాడు గ్రామంలో ఖమ్మం డి ఆర్ ఎస్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఎన్ ఎస్ ఎస్ వింటర్ స్పెషల్ క్యాంపులో భాగంగా ఆదివారం విజయోత్సవ, ముగింపు సభను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రోగ్రామింగ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరావు పాల్గొని వాలంటీర్లను అభినందించారు. సభకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ డి ఆర్ ఎస్ కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరావు మాట్లాడుతూ విద్యార్థులు చాలా క్రమశిక్షణతో వారం రోజులు పాటు అనేక సామాజిక విషయాలను అవగాహన చేసుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమానికి గస్ట్ ఆనర్ గా విచ్చేసిన తలంపాడు గ్రామ సర్పంచ్ కుమ్మరి అంబేద్కర్ ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు మా గ్రామానికి మరియు మాకు కొత్తగా ఏర్పాటు అయిన పాలకవర్గానికి ఒక దిక్సూచిని ఏర్పరిచారని వీరు వేసిన బాట మా గ్రామ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని ఆద్యంతం ముందుండి నడిపించిన కళాశాల ఎన్ ఎస్ ఎస్ పిఓ లు భాస్కర్ రెడ్డి మరియు యాదగిరి సార్లను ప్రత్యేకంగా సత్కరించి, అభినందించారు, అలాగే డి ఆర్ ఎస్ కళాశాల యాజమాన్యానికి కూడా తన యొక్క ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జి. అరవింద్ గారు కూడా కళాశాల యాజమాన్యాన్ని మరియు ఎన్ ఎస్ ఎస్ వాలంటరీలని అభినందించారు.

# ఇలపై విరిసిన "సిపిఐ" హరివిల్లులు

- 1500కు పైగా మహిళా మణులు హాజరై రంగరంగుల రంగవల్లులు తీర్చిదిద్దారు
- రిబ్బన కట్ చేసి ప్రారంభించిన సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డు పరిధిలో ప్రతి ఏటా సంక్రాంతి పండుగకు ముందు దండి భాస్కర్ మెమోరియల్ ట్రస్ట్, ఏఐవైఎఫ్, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ పర్యవేక్షణలో నిర్వహించే ముగ్గుల పోటీలు ఆదివారం కన్నుల పండుగగా జరిగాయి . ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన రిబ్బన్లను కట్ చేసి పోటీలను సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మహిళలలోని సృజనాత్మకతను వెలిగి తీసేందుకు అమర జీవి కామ్రేడ్ దండి భాస్కర్ ముగ్గుల పోటీలకు అంకురార్పణ చేశారన్నారు. అలాగే ప్రజలందరినీ ఐక్యంగా ఉంచగలిగే వేదికగా నిలుస్తుందని ఎలాగైతే భావించారో అది ఈ రంగవల్లుల సాక్షిగా నిజమైందన్నారు. ఇంత పెద్ద ఎత్తున హాజరై మహిళా మణుల తోడ్పాటుతో విజయవంతంగా కొనసాగుతుండటం గర్వనీయంగా పేర్కొన్నారు. ఇదేవిధంగా ముమ్ముందు కూడా మహిళల సహాయ, సహకారాలు ప్రోత్సాహం ఉండాలని ఆకాంక్షించారు. కాగా అట్టహాసంగా నిర్వహించిన పోటీలకు సుమారు 1500 మందికి పైగా మహిళా మణులు హాజరై రంగరంగుల రంగవల్లులను తీర్చిదిద్దారు. ఇందులో భాగంగా మహిళలు చైతన్యాన్ని కలిగించేలా గీసిన ముగ్గులు ఆలోచింపజేశాయి. న్యాయ నిర్ణయితలుగా ఖమ్మం జిల్లా కోర్ట్ లాయర్లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మెడకంటి చిన్న వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్ , వెంపటి సురేందర్, 28, 29, 30 డివిజన్ల కార్యదర్శులు, యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలను కలిసిన టియుడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు

## - పుష్పగుచ్చాలు అందించి మర్యాదపూర్వక భేటీ

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**



నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగల సందర్భంగా టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టు యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావును యూనియన్ నాయకులు, పలువురు జర్నలిస్టులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. బొకే అందించి నూతన సంవత్సర, సంక్రాంతి పండుగల శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల యూనియన్ నాయకులు, జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే . రామనారాయణ, జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకటరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు సామినేని మురారి, జిల్లా నాయకులు వనం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మైస పాపారావు, ఖమ్మం నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, నంచర్ల జనార్ధన చారి, జిల్లా ఉపాధ్యక్షులు పసుపులేటి సత్యనారాయణ, ఏగినాటి మాధవరావు, ఏలూరి వేణుగోపాల్ రావు, జిల్లా నాయకులు గోసుల నాగేశ్వరావు, కాకర్ల కళ్యాణ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యల పరిష్కార దిశగా అడుగులు

## – నీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్ గాయం



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....
మండల పాడు సర్పంచ్ గాయం రమేష్ గ్రామ అభివృద్ధి ప్రజల సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. పెనుబల్లి మండలం, మండాలపాడు గ్రామ పంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులు గ్రామ ప్రజల కనీస అవసరాలను తీర్చడమే లక్ష్యంగా పనులు ప్రారంభించారు. ఇందులో భాగంగా 3వ వార్డులో దశాబ్దాలుగా నెలకొన్న తాగునీటి సమస్యకు స్వస్తి పలికారు. 10 ఇళ్లకు సరైన పైప్‌లైన్ సౌకర్యం లేక గ్రామస్తులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ విషయాన్ని స్థానిక ప్రజలు సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన తక్షణమే స్పందించి తన సొంత ఖర్చుతో నూతన పైప్‌లైన్ పనులను పూర్తిచేసి నీటి సమస్యను తీర్చారు. ఈ సందర్భంగా ?సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజా సమస్యలపై నేరుగా పరిష్కరిస్తామని అన్నారు.

# కోడిపందాలకు అనుమతి లేదు

## – సిపి సునీల్ దత్

## – కోడి పందాలు, జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు.



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....
కోడి పందాలు, జూదం, మత్తుకు బాని సై యువత భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. ఆదివారం విఎం బంజర్ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించి కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సంక్రాంతి పండుగ దినాల్లో తెలంగాణ వ్యాప్తంగా కోడిపందాలకు అనుమతి లేదని తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఏపీకి సరిహద్దు మండలం గా పెనుబల్లి మండలం, కల్లూరు, సత్తుపల్లి ఇతర సరిహద్దు మండలాలలో కోడిపందాలు నిర్వహిస్తే అట్టి వారిపై కేసును నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సరిహద్దు గ్రామాలలో పోలీసు నిఘాను ఏర్పాటు చేశామని తెలిపారు. కోడిపందాలు, జూదం వంటి వాటిల్లో పాల్గొని భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఈ సందర్భంగా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్, సీఐ ముత్తులింగం పాల్గొన్నారు.

# ఓపెన్ వాలీబాల్ మహిళల పోటీల్లో ఎస్.ఎస్. పాలెం విద్యార్థుల ప్రతిభ



సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్
సంక్రాంతి క్రీడోత్సవాల్లో భాగంగా తాన్లా ఫౌండేషన్ నిర్వహిస్తున్న సత్తుపల్లి మండల పంచాయతీల స్థాయి మహిళల ఓపెన్ వాలీబాల్ పోటీల్లో మండల పరిధిలోని సధాశివునిపాలెం జడ్ పి హెచ్ ఎస్ విద్యార్థినిలు సీనియర్ ప్లేయర్స్ పై తలపడి 2వ స్థానం సాధించి రన్నరప్ ట్రోఫీతో పాటు రూ.25000/ క్యాష్ అవార్డ్ గెలుచుకున్నట్లు ఎంఈఓ నక్కా రాజేశ్వరరావు ఆదివారం తెలిపారు. విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల హెచ్.ఎం కమలకుమారి ,ఇంచార్జి హెచ్.ఎం శ్రీనివాసరెడ్డి ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు,విద్యార్థులు అభినందించారు.

# మంచి కార్యక్రమానికి సహకారం ఉంటుంది మంత్రి తుమ్మల

సూర్య ప్రతినిధి ఖమ్మం.
మంచి కార్యక్రమానికి తన సహకారం ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు, ఖమ్మం నగర చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా వారికి (సిఎస్ఐ) స్మశాన వాటిక కు ఐదు ఎకరాల స్థలం కేటాయించినందుకు ఆదివారం స్థానిక సెయింట్ మేరీస్ హై స్కూల్ నందు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడారు మన మతానికి, ఆచారాలకు అనుగుణంగా, స్థలాన్ని కోరారు స్థలం కోరడమే కాకుండా దానిని ఫాలో అప్ చేసి స్థలాన్ని సాధించుకున్నారుఇది క్రైస్తవుల చిరకాల కోరిక, ప్రభువు దీవెనలతో ఈ స్థలం మీకు వచ్చింది మనం ఏది చేసినా ప్రభువు యొక్క ఆశీర్వాదం ఎంతైనా ఉంటుంది మేము అధికారంలో ఉండి పని చేసే అవకాశం మాకు ప్రభువు ఇచ్చాడు అదనపు కలెక్టర్ పిన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఎంత పని ఒత్తిడి ఉన్న ఈ సత్యం గురించి ఎంతో శ్రమించారు ఎవరికి ఇబ్బంది లేని స్థలాలను వాళ్ళు అడిగి అడగకపోయినా వాళ్ళకోసం కేటాయిస్తాం జేసీ కి విజ్ఞప్తి మరో రెండు మూడు స్థలాలు సేకరించి ఇవ్వాలి ఎన్నెస్పీ స్థలంలో ఉన్న చర్చ్ కోసం స్థలం సేకరించాలి.చేయను అంటే సరిపోతుంది, చేస్తా అంటే తల తాకట్టు పెట్టి అయిన పని చేసి పెట్టాలి నేను చెప్పినంత మాత్రాన పనులు జరగవు, ఇది ప్రభుత్వం అధికారులు పూనుకుంటే పనులు పూర్తవుతాయని అన్నారు. కార్యక్రమంలో సి ఎస్ ఐ డోర్నకల్ పీఠం బిషప్ కోడి రెక్క పద్మారావు ఇతర మత పెద్దలు నగర మేయర్ పునుకొల్లు నీరజ స్థానిక కార్పొరేటర్ కమర్తపు మురళి కార్పొరేటర్ బేతమల్ల జార్జ్ క్లైమేట్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి మాజీ కార్పొరేటర్ వద్దే బోయిన నరసింహారావు మాజీ కౌన్సిలర్స్ పిల్లి విజయ్ పాల్ దొడ్డ అశోక్ పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.





# పులిగుండాలా ఏకో టూరిజంలో ముగ్గుల సందడి

## – వన్యప్రాణుల సంరక్షణే ధ్యేయం



సత్తుపల్లి/తల్లాడ:సూర్య మేజర్ న్యూస్...
ఖమ్మం జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో పులిగుండాలా ఏకో టూరిజం ప్రాజెక్టు వేదికగా వన్యప్రాణులు మరియు చెట్ల ప్రాముఖ్యతను వివరిస్తూ వినూత్నంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.?రంగురంగుల ముగ్గుల్లో వన్యప్రాణుల చిత్రాలు?కనకగిరి రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని పులిగుండాలా ప్రాజెక్టు వద్ద జరిగిన ఈ పోటీల్లో స్థానిక మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అడవిలోని పులులు, లేళ్లు, నెమళ్లు మరియు అరుదైన పక్షుల చిత్రాలను ముగ్గుల రూపంలో తీర్చిదిద్ది అందరినీ ఆకట్టుకున్నారు. అడవుల ప్రాముఖ్యతను చాటిచెప్పేలా పచ్చని చెట్లు, ప్రకృతి దృశ్యాలను రంగవల్లులుగా మలిచారు.అటవీ అధికారుల సందేశంఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు మాట్లాడుతూ..పర్యావరణ స్పృహ: ముగ్గుల ద్వారా వన్యప్రాణుల పట్ల మక్కువ పెంచడం మరియు అడవుల రక్షణ బాధ్యతను గుర్తు చేయడం ఈ పోటీల ప్రధాన ఉద్దేశ్యం. పులిగుండాలా అభివృద్ధి: రాష్ట్రంలోనే అత్యుత్తమ ఏకో టూరిజం కేంద్రంగా పులిగుండాలా అభివృద్ధి చెందుతోందని, పర్యాటకులు ప్రకృతిని ఆస్వాదించడంతో పాటు దానిని గౌరవించాలని కోరారు. వన్యప్రాణుల ఉనికి: ఈ అటవీ ప్రాంతంలో చిరుతపులులు, ఎలుగుబంట్లు వంటి క్రూర మృగాలతో పాటు అనేక రకాల వలస పక్షులు ఉన్నాయని, వాటి ఆవాసాలను కాపాడుకో వాల్సిన అవసరం ఉందని వివరించారు.పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు అటవీ శాఖ తరఫున బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డివిజన్ అటవీ అధికారులు, తల్లాడ రేంజ్ సిబ్బంది మరియు పర్యాటకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజులదేవరపాడులో సంక్రాంతి సంబరాలు ప్రారంభం





ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–
మండల పరిధిలోని రాజులదేవరపాడు గ్రామంలో మాజీ సర్పంచ్ గూడూరు రమణారెడ్డి,ఐలూరి పెద్ద పుల్లారెడ్డి ఆధ్వర్యంలో ఆరు రోజులు నిర్వహించే సంక్రాంతి సంబరాలను మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ పాశం.అనూష,ఉప సర్పంచ్ మారాబ త్తుల.ప్రమీల ఆదివారం ఎర్రుపాలెం, మధిర మండలాల స్థాయి ఒక్కరోజు డే నైట్ కబాడీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ 12వ తారీకు సోమ వారం ఖమ్మం,ఎన్టీఆర్ రెండు జిల్లాల స్థాయిలో కోలాటం పోటీలు,13 తారీకు మంగళవారం పౌరాణిక సాంఘిక నాటకాల పోటీలు,14వ తేదీ బుధవారం ముగ్గుల పోటీలు15వ తారీకు గురువారం మోకు లాగుడు పోటీలు, మహిళలకు కుర్చీ ఆట,యువతలకు తాడు ఆట,16 వ తేదీ మ్యూజికల్ నైట్ మరియు డాన్స్ పోటీలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ పోటీలలో పాల్గొనదసిన వారు తమ ఎంట్రీలను 9182510840 రమణారెడ్డి,70135 28909 నంబర్లకు పంపాలని రమణారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమాలలో ముఖ్య అతిథులుగా అమ్మ ఫౌండేషన్ అధ్యక్షురాలు మల్లు నందిని, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు. నరసింహారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, పుతంబాక శ్రీకృష్ణ ప్రసాద్, మాధవరపు. నాగేశ్వరరావు, మధిర బాబ్జి,బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాలకు గ్రామంలోని యువతి, యువకులు,గ్రామ పెద్దలు తమ సహకారం అందిస్తున్నారని తెలిపారు.ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాలకు హాజరై సంక్రాంతి సంబరాలను జయప్రదం చేయాలని రమణారెడ్డి,పెద్ద పుల్లారెడ్డి కోరారు.

# గెజిటెడ్ అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**-నూతన సంవత్సర డైరీ ,**

**క్యాలండర్‌ను ఆవిష్కరించిన మంత్రి తుమ్మల**

**- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా నూతన సంవత్సర డైరీ ని అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు మోదుగు వేలాద్రి అధ్యక్షతన తుమ్మల నాగేశ్వరరావు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత సహకార శాఖ మంత్రి చే ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి టీజీవో రాష్ట్ర అధ్యక్షులు టీజీఈజెఏసి సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు హాజరైనారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధికారులకు ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలియజేశారు. ఖమ్మం జిల్లా ను రాష్ట్రంలో ముందు వరుసలు ఉండేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఏలూరి శ్రీనివాసరావు ఉద్యోగులకు సంబంధించిన అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. మంత్రి సానుకూలంగా స్పందించారు. వ్యవసాయ గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు, స్థానిక మున్సిపల్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేష ప్రసాద్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మల్లెల రవీంద్ర ప్రసాద్ గంగవరపు నరేందర్, ట్రెజరర్ సూరంపల్లి రాంబాబు టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, మహిళా అధ్యక్ష కార్యదర్శులు ఉషాశ్రీ, సుధారాణి, టీజీవో మహబూబాబాద్ ఉపాధ్యక్షులు వెల్పుల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు జి రమేష్, రాజశేఖర్ గౌడ్, కనపర్తి వెంకటేశ్వర్లు, హరీష్, ఎం సతీష్, పుష్పరాజ్, టి మంజుల, డి బాలాజీ, ఎంఎ గౌస్ పాషా, డి అరుణకుమారి, తాజుద్దీన్, ఏం గోపాలకృష్ణ, కేజీపీవీ పాటిల్, తమ్మిశెట్టి శ్రీనివాసు, మోదు వెంకటేశ్వర్లు, బానోతు హోథీరాం, ఆన్నోటి తిరుపతిరావు, పంచాయతీరాజ్ ఈఈ మహేష్ ,టి వెంకటేశ్వర్లు, జి జె ఎల్ ఏ అధ్యక్ష కార్యదర్శులు దార ప్రమీల, బి నాగేశ్వరరావు, డిగ్రీ కళాశాల అధ్యాపకుల సంఘం డాక్టర్ కే కిరణ్ కుమార్, డాక్టర్ బురుగు శ్రీనివాస్, డాక్టర్ కుక్కల కార్తీక్ , పల్లా శ్రీనివాస్, వేణు అర్టికల్చర్ ఆఫీసర్, ఎఫ్ ఆర్ ఓ రాధిక, బాలిని రామయ్య, క్రిష్ణ కిరీటి, తదితరులు హాజరైనారు





# మధువిద్యాలయం పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**వైరా సూర్య ఆర్సి :--**

1991--92 విద్యా సంవత్సరంలో వైరా మధు విద్యాలయంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు సుమారు 33 సంవత్సరాల అనంతరం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆదివారం వైరా పట్టణంలోని కమ్మవారి కల్యాణమండపంలో అట్టహాసంగా జరిగింది. ఈ సమ్మేళనంలో ఆనాటి మధు స్కూల్ ప్రిన్సిపల్ మల్లెంపాటి వీరభద్రరావు మరియు ఇతర గురువులు పాల్గొని, తమ శిష్యులను చూసి ఆనందం వ్యక్తం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 100మంది పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని, తమ పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా గురువులను శాలువాలతో సత్కరించి, వారి అమూల్యమైన బోధనలకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసంలో గురువుల పాత్ర అనిర్వచనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్నేహభావం, అనుబంధం, కృతజ్ఞతలతో నిండిన ఈ కార్యక్రమం పూర్వ విద్యార్థులందరికీ మరపురాని అనుభూతిని మిగిల్చిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో



బొర్రా సుధాకర్, అన్నా బత్తుల రమేష్, పొన్నేకంటి వెంకటేశ్వర్లు, రేగళ్ల బ్రహ్మారెడ్డి, పోలా శ్రీనివాసరావు, మందా వెంకన్న, మరికంటి రాంగోపాల్, కిలారి సురేష్, సంక్రాతి అనిల్, పువ్వాళ్ళ రామారావు, లంకా సైదులు, చావా అరుణ్, తాల్లూరి సతీష్ గుత్త లక్ష్మి ప్రసన్న, గాదె సరిత, నిమ్మగడ్డ రాధ, గుంటుపల్లి మల్లికాంబ, ఈదర పుల్లారావు, కొత్త శ్రీకాంత్, వజనేపల్లి రమేష్,బలి శ్రీనివాస్,. మొర్సనేని ప్రవీణ్, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, రేలా విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర కాలనీ నందు ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించిన కాలనీ వాసులు

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**



శ్రీ వెంకటేశ్వర కాలనీ రోడ్ నెంబర్ 3, బుర్హాన్ పురం, ఖమ్మం నందు సంక్రాంతి సందర్భంగా కాలనీ వాసులు ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 49వ డివిజన్ కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. సంక్రాంతి ముగ్గుల పోటీలలో గెలుపొందిన సత్యవతి కి స్పెషల్ కన్సలేషన్ ప్రైసెస్ తో పాటుగా, పోటీ చేసిన అందరిలో ప్రథమ స్థానంలో నిలిచిన కే.జ్యోతి మోహన్ దాస్ సిస్టర్ పద్మలత చేతుల మీదుగా, ద్వితీయ స్థానంలో నిలిచిన నర్మద ఎస్.స్వర్ణలత వెంకట్రాములు చేతుల మీదుగా; తృతీయ స్థానంలో నిలిచిన స్రవంతి కి దరిపల్లి స్వాతి కిరణ్ చేతుల మీదుగా, బహుమతులు అందించారు.పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కాలనీ పెద్దలు నామ నాయక్, పవన్, వాసుదేవరావు, మురళి, శ్రీనివాస్, నాగేశ్వరరావు, ఆనంద్, వెంకట్రాములు, మధు రమణి, పద్మజ, రమ, బిందు, శచీదేవి, ఉమ, భాగ్య లక్ష్మీ, కమల, స్వర్ణలత, స్వాతి చేతుల మీదుగా వీణ, వాగ్దేవి, ఫాతిమా, భాగ్యలక్ష్మీ పార్టిసిపేషన్ చేసిన అందరికీ కాలనీ వాసులు అందజేసినారు. కాలనీ పెద్దలు మోహన్ దాస్ సహకారంతో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా పట్టు చీరలు కాలనీ వాసుల సహకారముతో పార్టిసిపేట్ గిఫ్ట్ గా హాట్ టిఫిన్ బాక్సు అందజేసినారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర కాలనీ వాసులు వెంకట్రాములు, నామ నాయక్, డాక్టర్ దరిపల్లి కిరణ్, మోహన్ దాస్, పవన్, నాగేశ్వరరావు, వాసుదేవరావు, ఆనంద్, మురళి, శ్రీనివాస్, మధు, స్వర్ణలత, స్వాతి, రమణి, ఆదిలక్ష్మి, పద్మజ, రమ, బిందు, శచీదేవి, ఉమ, భాగ్య లక్ష్మీ, కమల, స్వర్ణలత, వాలంటీర్స్ ప్రవీణ్, రామక్రిష్ణ, కిరణ్, బంటి, మణికంఠ కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నాయకుడిగా కాదు... సేవకుడిగా వస్తున్నా... ఆదరించండి...

**- కౌన్సిలర్ బరిలో... కాటేపల్లి**

**కల్లూరు జనవరి10(సూర్య న్యూస్)**



కల్లూరు మున్సిపాలిటీ లో త్వరలో జరగనున్న ఎన్నికల్లో రాజకీయ వేడి రసవత్తరంగా ఉం ది. ఎవరికి వారి ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడుతున్నా రు. అధికార నాయకులు, ప్రతి పక్ష నాయకులు యుద్ధానికి సిద్ధమవు తున్నారు .ఎలాగైనా గెలిచి తీరాలనే పట్టుదలతో చాప కింద నీరులా ప్రచారాలు నిర్వహిస్తు న్నారు. బంధువులతో, అనుచ రులతో, స్నేహితులతో చర్చలు నిర్వహిస్తున్నారు. కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో కౌన్సిలర్ బరిలో ఆర్యవైశ్య నాయకులు మంత్రి పొంగులేటి, మువ్వ అనుచరుడు కాటేపల్లి కిరణ్ కుమార్ రేసులో ముందున్నారు. పదవి ఉన్నా, లేకున్నా తనకున్న దాంట్లో నలుగురికి సహాయం చేస్తూ తన ఉదార స్వభావాన్ని తెలుపుతూ ప్రజాసేవలో నిమగ్నమై ఉన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో రాజకీయ ప్రస్థానం మొదలై అప్పటి తెలుగుదేశం పార్టీలో చురుగ్గా పనిచేసిన అనుభవం ఉంది. 2014 నుండి పొంగులేటి,మట్టా అనుచరుడిగా ఉంటూ అప్పటినుండి ప్రజలకు చేరువై ప్రజాసేవలో నిమగ్నమై ఉన్నారు. 2023ఎలక్షన్ టైం లో వేరే వ్యక్తుల ప్రమేయం తో మట్టా దాయనంద్ కు దూరమయ్యారు. ప్రస్తుతం జరుగుతున్న మున్సి పాలిటీ ఎన్నికల్లో కౌన్సిలర్ గా బరిలో ఉండి తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. పేద బడుగు బలహీన వర్గాలవారు ఆపదలో ఉన్న అంటే తనకు చేతనైన సహాయం చేసేవాడు .పేద మహిళలకు ఆర్థిక చేయూత, కుట్టుమిషన్లు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహాయం చేస్తూ పదవి ఉన్నా లేకున్నా ప్రజాసేవలో నిమగ్నమై పనిచేస్తారని వినికిడి. అన్ని వర్గాల్లో ఆదరణ ఉన్న వ్యక్తి గా గుర్తింపు పొందారు.



పొంగులేటి, మువ్వ అనుచరుడుగా ప్రస్తుతం జరగబోయే కల్లూరు మున్సిపాలిటీ వెనకల్లో కౌన్సిలర్ గా బరిలో దిగి తన అదృష్టాన్ని పరిష్కరించుకొ నున్నారు. అనునిత్యం ప్రజలలో ఉంటూ వారి కష్టసుఖాల్లో నేనున్నా నంటూ భరోసా ఇస్తూ తనకు చేతనైన ఆర్థిక సాయం చేస్తూ ఆర్యవైశ్య మహసభ జిల్లా కార్యదర్శిగా పనిచేసిన అనుభవ ంతో మంత్రి పొంగులేటి, మువ్వ అనుసరుడిగా ప్రజల్లో గుర్తింపు పొంది మున్సిపల్ కౌన్సిలర్ గా బరిలో నిలిచేందుకు సన్నద్ధమయ్యారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఆశీస్సులతో మున్సిపల్ ఎన్నికల్లో బరిలో దిగే ప్రయత్నాలు జరుగుతున్నట్లు వినికిడి.

# వైరా పట్టణంలో ఇంటింటికి సిపిఐ(ఎం)

**వైరా సూర్య ఆర్సి :--**



వైరా పట్టణంలో విస్తృతంగా ఇంటిం టికి సిపిఐ(ఎం) కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నారు. వైరా పట్టణ సిపిఐ(ఎం) సుందరయ్య నగర్ - 2 శాఖ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య నగర్ లో ఇంటింటికి సిపిఐ(ఎం) కార్యక్రమాన్ని పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రారంభించారు. పార్టీ శ్రేణులు ఇంటింటికి తిరుగుతూ స్థానిక సమస్యలను తెలుసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, సీనియర్ నాయకులు పారుపల్లి చంద్రశేఖర్ బాబు, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు, షేక్ నాగుల్ పాషా, కొంగర సుధాకర్, తోట కృష్ణవేణి, రుద్రాక్షుల నరసింహా చారి, భూక్యా విజయ, మాదపాటి సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# దైవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**–అనంతారం సర్పంచ్ రమేష్ కు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)–** మండలంలోని అనంతారం గ్రామ సర్పంచ్ కొరసా రమేష్ నివాసంలో జరిగిన దైవ కార్యక్రమానికి వైరా నియోజకవర్గం ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తన ఇంట జరుగుతున్నా కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు రమేష్ దంపతులు ఘన స్వాగతం పలికారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఎమ్మెల్యే వారి ఆతిధ్యం స్వీకరించారు. అనంతరం గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన కొరస రమేష్ ను అభినందించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రవేశపెట్టిన పథకాలను గ్రామ ప్రజలకు వివరిస్తూ..ప్రజా సంక్షేమ పథకాలు గ్రామ ప్రజలకు అందేలా చూడాలని,గ్రామ పంచాయతీ అభివృద్ధికి పాటుపడాలని సర్పంచ్ రమేష్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్,వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు,గాంధీనగర్ సర్పంచ్ బానోత్ మంగులాల్, మండల నాయకులు దుద్దుకూరి సుమంత్, రామిశెట్టి రాంబాబు, ఉసికెల వెంకటేశ్వర్లు, మల్కం వీరభద్రం, బానోత్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే పోటీలు..

**–హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మారాగాని శ్రీనివాసరావు...**





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** గ్రామీణ క్రీడాకారులలో ఉన్న ప్రతిభను వెలిక తీసి మరింత ప్రోత్సాహించాలనే ఉద్దేశంతో వాలీబాల్ పోటీలు ఏర్పాటు చేశామని హరిహర ఫౌండేషన్ వ్యవస్థా పక అధ్యక్షులు మారగాని శ్రీనివాసరావు అన్నారు. మండల ఆవిష్కరణ దశాబ్ద ఉత్సవాలు, సంక్రాంతి సంబ రాల్లో భాగంగా మండల కేంద్రంలోని శ్రీ శ్రీ అంకమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో హరిహర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాలీబాల్ పోటీలను ఆదివారం ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభి ంచారు. అనంతరం క్రీడాకారులకు టీ షర్టులను బహుకరించారు. ఆయన క్రీడాకారులతో పాటు వాలీబాల్ ఆడి ఉత్సాహం నింపారు. ప్రతి క్రీడాకారుడు క్రమశిక్షణతో పోటీల్లో పాల్గొనాలని, గెలుపు ఓటమిలలు స్నేహపూర్వకంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మారగాని అశోక్, బాలాజీ ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ, సీనియర్ అసిస్టెంట్ ఉడతనేని రామారావు, మాజీ ఎంపీటీసీ ఆయిలూరి కృష్ణారెడ్డి, గ్రామ పెద్దలు సుగ్గల నరసింహారావు, జవ్వాజి వీరభద్రం, బత్తిని శ్రీను, ఎమ్మెస్ఆర్ యూత్, క్రీడాకారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్** కృషి విద్యాలయంలో 1999--2000వ సంవత్సరంలో 10 తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు 26 ఏళ్ల తర్వాత ఆది వారం ఎమ్మార్ గార్డెన్స్లో కలుసు కున్నారు. దేశ విదేశాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వెనుకబడిన కుటుంబాల విద్యార్థుల చదువులకు ఆర్థిక సహకారం అందించేందుకు పూర్వ విద్యార్థుల గ్రూప్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అప్పటి ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి ,ఉడతనేని అప్పారావు, మందపాటి ప్రభాకర్ రెడ్డి ,జివి రమణ , బాల నాగేశ్వరరావు, రాంబాబు, మల్లికార్జున్, అప్పటి గురువులను సత్కరించారు.ఈ కార్యక్రమంలో మందపాటి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ ,మందడ అనిల్ , శైలజ, ప్రతిభ, రెడ్డి, శివ, మాచినేని రవి పాల్గొన్నారు.

# రాష్ట్రంలో నివాసయోగ్య నగరంగా ఖమ్మం...

**–రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**–54వ డివిజన్ లో ఎన్టీఆర్ పార్క్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల**













**ఖమ్మం (సూర్య బ్యూరో):** రాష్ట్రంలో నివాస యోగ్య నగర ంగా ఖమ్మం ముందు వరుసలో ఉందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రివర్యులు, ఆదివారం ఖమ్మం నగరం 54వ డివిజన్ లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ పార్క్ ను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన పార్క్ ను మంచిగా నిర్వహణ చేస్తూ, ఇంకనూ కావాల్సిన సిసి కెమెరాలు, గ్రాస్ కార్పెట్ తదితరాలను సమకూర్చుకోని అభివృద్ధి పర్చుకోవాలన్నారు. రోడ్లను ఆక్రమించు కోవద్దని, పేదలకు గృహ వసతి కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, రోడ్ల విస్తరణకు సహకరించాలని అన్నారు. నీటి ప్రవాహానికి అడ్డంకులు పెట్టడంతో సమస్యలు వస్తున్నాయని, అధికారుల ప్లాన్ ప్రకారం సహకరించాలని అన్నారు. ఇబ్బందులు తాత్కాలికంగా ఇబ్బందులు వచ్చిన విస్తరణతో అభివృద్ధి తో పాటు వ్యాపారాలు మంచిగా జరుగుతాయని అన్నారు. కొంతమందికి ఇబ్బంది కల్గిన, ఎంతో మందికి లబ్ది చేకూరుతుందని అన్నారు. నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి తెలిపారు. తెలంగాణ లో ఖమ్మం నగరం ఒక్కటే నివాసయోగ్య నగరంగా మారిందని, శాంతి భద్రతలు, పచ్చదనం, పరిశుభ్రత పాటిస్తే అంత అభివృద్ధి సాధ్యమని అన్నారు. జాతీయ రహదారులు ఖమ్మం మీదుగా వెళుతున్నాయని, రాబోయే కొద్దీ రోజుల్లో రాజమండ్రి కి గంటన్నర, హైదరాబాద్ కు రెండున్నర గంటల్లో వెళ్లొచ్చని అన్నారు. ప్రజలు రోడ్ల వెడల్పుకు సహకరిస్తే, ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని, రోడ్ల వెడల్పుతో వ్యాపారం అభివృద్ధి తో పాటు, నగరం అందంగా ఉంటుందని మంత్రి అన్నారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యంగా వుండే నగరం అందించే బాధ్యత అందరిపై ఉందని, కాలుష్యం తగ్గించాలని, నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని మంత్రి అన్నారు. ప్రజలకు ఉపయోగకరమైన పనులు నగరంలో చేపడుతున్నామని, ఈ పనులను స్థానిక నాయకులు, అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించి నాణ్యతతో, త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని మంత్రి అన్నారు. ఖమ్మం నగర జనాభా 5 లక్షలకు చేరిందని, రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా త్రాగునీటి సరఫరా, నూతన డ్రెయిన్ లు, రోడ్డు సౌకర్యం, పేదలకు ఇండ్లు వంటి అనేక కార్యక్రమాలను చేయాలని, దీనికి ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తెలిపారు.లిఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ 54వ డివిజన్ నందు 93.70 లక్షల రూపాయలతో పార్క్ అభివృద్ధి చేశామని అన్నారు. అన్ని అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు, నగరంలో మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు అన్నారు. నగరాన్ని పచ్చదనం తో, పరిశుభ్రంగా ఉంచేలే సహకరించాలని తెలిపారు. నగరంలోని అన్ని డివిజన్లలో ఫుట్ పాత్, పార్కుల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు.ఈ సందర్భంగా భోగి మంటలు, భోగి పండ్లతో ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలలో మంత్రి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమంత రావు, స్థానిక కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల, కార్పొరేటర్లు, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, డిఇ ధరణి కుమార్,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కుడారై ఉత్సవం..

**–స్వామివారిని దర్శించుకున్న దేవనాథ జీయర్ స్వామి..**





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం కూడారై ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 108 గంగాలాలలో పాయసాన్ని గోదా రంగనాథ స్వామి కి నివేదించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. కుడారై ఉత్సవాలకు 450 ప్రసాద గంగాలాలను ఖమ్మం వాస్తవ్యులు నల్లమోతు రాజారావు కుటుంబ సభ్యులు వితరణ చేశారు. –స్వామివారిని దర్శించుకున్న దేవనాథ జీయర్ స్వామిశ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని త్రిదండి శ్రీశ్రీశ్రీ దేవనాథ జీయర్ స్వామి సందర్శించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు ధనుర్మాస ఉత్సవాలు, కూడారై ఉత్సవం, గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవ ప్రత్యేకతను వివరించారు. ఆలయానికి చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పరివేక్షణలో ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం శ్రీరామ నూతన కార్యవర్గం ఘన ప్రమాణ స్వీకారం



భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–
సేవే లక్ష్యంగా, సమాజ సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం శ్రీరామ నూతన కార్యవర్గం భద్రాచలం పట్టణంలో ఘనంగా ఏర్పాటైంది. పట్టణంలోని కమ్మసేవ సమితి సత్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నూతన సభ్యులతో పాటు కార్యవర్గ సభ్యులకు అమృతపల్లి కోటేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించారు.లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం శ్రీరామ నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా చల్లగుళ్ళ నాగేశ్వరరావు,కార్యదర్శిగా భూక్యా రంజిత్ నాయక్, ట్రెజరర్‌గా గుశీట్టముక్కల భరత్ కుమార్ ఎంపికయ్యారు. వీరితో పాటు పలువురు నూతన సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేసి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్ట్రిక్ట్ గవర్నర్ మదన్ మోహన్ రేపాల,జోన్ చైర్మన్ కురిచేటి శ్రీనివాసరావు,లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కమల రాజశేఖర్, సెక్రటరీ మోర్తాల సిద్దారెడ్డి హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.లయన్స్ క్లబ్ సభ్యులు అడుసుమిల్లి జగదీశ్, రామలింగేశ్వరరావు, భీమవరపు వెంకటరెడ్డి, బాలనర్స రెడ్డి, తిప్పన సిద్దులు, చావా లక్ష్మీనారాయణ, పరిమి సోమేశేఖర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కార్యక్రమం అనంతరం లయన్స్ క్లబ్ మానవీయతను చాటుకుంది. రోడ్డు ప్రమాదంలో కాలు, తుంటి విరిగిన




సొల్లేటి స్టాలిన్ వైద్య చికిత్స నిమిత్తం లయన్స్ క్లబ్ భద్రాచలం లయన్స్ క్లబ్ ఆఫ్ శ్రీరామ సంయుక్తంగా రూ. 20,వేలు ఆర్థిక సహాయం లయన్ పెద్దల సమక్షంలో అందజేశారు.అలాగే సారపాకకు చెందిన చిన్నారి మంటల్లో పడి గాయపడిన ఘటన నేపథ్యంలో క్లబ్ సభ్యులు జిందా సిఫారస్సు మేరకు ఆ చిన్నారి వైద్య చికిత్స నిమిత్తం తల్లిదండ్రులకు రూ. 20,వేలు ఆర్థిక సహాయం లయన్స్ క్లబ్ సభ్యులు అందజేశారు.
ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు చల్లగుళ్ళ నాగేశ్వరరావు, కార్యదర్శి భూక్యా రంజిత్ నాయక్ మాట్లాడారు. రాబోయే రోజుల్లో వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, పేద విద్యార్థులకు విద్యా సహాయం, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తూ, లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం శ్రీరామను జిల్లాలోనే నెంబర్ వన్ క్లబ్‌గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.

## ఘనంగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–
గుండాల మండల కేంద్రంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదివారం ఘనంగా క్రికె ట్ టోర్నమెంట్ (జిపిఎల్ 5) ఆహ్లాదకరమైనటువంటి వాతావరణంలో మొదలైంది. ఈ టోర్నమెంట్ కు ప్రథమ బహుమతిగా రూ 15,116 సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా నాయకులు రేసు ఎల్లయ్య రిబ్బన్ కట్ చేసి ఆటను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ క్రీడలో ప్రజల మధ్య స్నేహం ఐక్యతను పెంపొందించడానికి, విద్యార్థి యువకులను చైతన్యం చేసేందుకు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల ఆలపల్లి మండల కార్యదర్శి వాగబోయిన రమేష్, కొమరం హనుమంతు, బికేఎంయు మండల కార్యదర్శి గడ్డం శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్కె షాహిద్,కుమార్, చందు, వరుణ్, అఫ్రోజ్, హరీష్, ప్రణయ్, విక్రం, ఆజాద్, టోర్నమెంట్ మేనేజ్మెంట్, గుండాల డి టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టీం తారక్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

**-ఏజెన్సీలో టీం తారక్ సేవలు మరింత విస్తృతం..**
**-బ్యానర్లు కట్టడమే కాదు సేవలు కూడా చేస్తాం..**
**- టీం తారక్ భద్రాచలం.**

భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–
పట్టణంలోని టీం తారక్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ స్థానిక హరిత టూరిజంలో ఆదివారం ఉదయం అధ్యక్ష కార్యదర్శులు గరిమెళ్ళ సాయి, బాచినేని మణిదీప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి ఎస్కె అజీమ్, గౌరవ సలహాదారులు విజ్జిగిరి రాజా కిరణ్ పాల్గొని మాట్లాడుతూ కేవలం సినిమా విడుదలకు బ్యానర్లు మాత్రమే కట్టడం కాకుండా ఎన్టీఆర్ పేరు మీద అనేక సేవా కార్యక్రమాలు చేయడానికి టీం తారక్ సిద్ధంగా ఉందని అన్నారు. రానున్న రోజుల్లో సైతం అనేక సేవా కార్యక్రమాలు చేపడతాం. ముఖ్యంగా బ్లడ్ క్యాంపు లాంటివి ఏర్పాటు చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేయడంలో టీం తారక్ ముందుంటుందన్నారు.



ఈ కార్యక్రమంలో టీం తారక్ భద్రాచలం అధ్యక్షులు గరిమెళ్ళ సాయి, కార్యదర్శి బాచినేని మణిదీప్, బాచినేని అనిల్, అరవింద్, కర్రి విజయ్, రజక్, అభిరామ్, మణుగూరు టీం తారక్ అధ్యక్షులు పెండ్యాల వెంకటేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టం భయంతో కాదు చైతన్యంతో పాటించాలి"

**- కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, ప్రొఫెసర్ ఈసం నారాయణ**

ఇల్లందు, సూర్య ఆర్సి (మేజర్ న్యూస్)–
ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఇల్లందు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శీతాకాల శిబిరాన్ని కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఈసం నారాయణ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్యాంప్ నిర్వహణ తీరు పద్ధతిగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు.ఒక్క క్లిక్ నిర్లక్ష్యం జీవితాన్ని ప్రమాదంలోకి నెట్టవచ్చు" అంటూ సైబర్ నేరాలు, డిజిటల్ లావాదేవీల్లో జాగ్రత్తలు,మద్యం సేవించి వాహనం నడపడం ఒక కుటుంబ భవిష్యత్తుతో చేసే ప్రమాదం",హెల్మెట్ శిక్షకు కాదూ ప్రాణ రక్షణకు"అని డ్రంక్ అండ్ డ్రైవ్, రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తొర్రి జాను సమర్థవంతమైన మార్గదర్శకత్వంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలో డోర్ టు డోర్ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు.అవగాహనే అసలైన ఆయుధం జాగ్రత్త ఈరోజూ భద్రత రేపు" అనే సందేశంతో కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఇరప లక్ష్మయ్య, వెంకటేష్, జ్ఞానదీప్, రవితేజ, నాగార్జున, గరుడాల శ్రీనివాస్, గ్రామ పాలకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో రంగవల్లుల పోటీ

**-సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుందాం**
**-ముందు తరాలు భవిష్యత్తు తరాలకు సంస్కృతి పై అవగాహన కల్పించాలి**
**-వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ దోసపాటి**

మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్‌న్యూస్)–
ఆధునిక కాలంలో అందరూ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకో వాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ముందు తరాలు భవిష్యత్తు తరాలకు సంప్రదాయాలపై అవగాహన కల్పించాలని వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ దోసపాటి వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. ఆదివారం మణుగూరు వాసవి క్లబ్ అధ్యక్షుడు శ్యామ్ అధ్యక్షతన మాంటిసోరి సత్యభాస్కర స్కూల్ ఆవరణలో నిర్వహించిన రంగ వల్లుల పోటీలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దోసపాటి మాట్లాడారు.ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ఆర్యవైశ్య మహిళా జిల్లా అధ్యక్షురాలు చిత్తలూరి ఉమ, బిటిపిఎస్ సీనియర్ కెమిస్ట్ రమా,దోసపాటి రోజా,భోగినేని వరలక్ష్మిలు వ్యవహరించారు. పోటీల్లో ప్రథమ విజేత బీ. అనిత (ఆదర్శ్ నగర్), ద్వితీయ విజేత యాకలక్ష్మి (పీవీ కాలనీ), తృతీయ విజేత అనిత( మణుగూరు కుమ్మరి బజార్) లకు, పాల్గొన్న వారికి కన్సోలేషన్ బహుమతులను దోసపాటి వెంకటేశ్వరరావు అందజేశారు.కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కే. గౌరీ శంకర్, సెక్రటరీ





కిషోర్, ట్రెజరర్ సూర్యనారాయణ, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో– ఆర్డినేటర్స్ కడవెండి విశ్వనాథ గుప్తా,బండారు నరసింహారావు, చిత్తలూరి రమేష్ బాబు, వాసవి క్లబ్స్ జిల్లా జాయింట్ సెక్రెటరీ దింటకుర్తి బ్రహ్మయ్య, క్లబ్స్ జిల్లా అవేర్నెస్ ప్రోగ్రాం ఇంచార్జ్ చిట్టూరి శేషు కుమార్, కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మణుగూరు దోసపాటి నాగేశ్వరరావు,చిట్టూరి నాగరత్న మణి, కే స్వరాజ్యం, డాక్టర్ సపాటి మనీషా తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి కుటుంబం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

చర్ల, సూర్య (మేజర్ న్యూస్):
సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా చర్ల మండల ప్రజలకు సుపరిచితులు కొత్తపల్లి బ్రదర్స్ ఆధ్వర్యంలో చర్ల మండల కేంద్రంలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు. జనవరి 13వ తారీఖున మండల కేంద్రంలో సూపర్ బజార్ వీధిలోని మాజీ రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి ఆంజనేయులు ఇంటి ఆవరణలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నామని, పోటీల్లో పాల్గొనే ప్రతి ఒక్కరికి ప్రోత్సాహకంగా ఒక చీర ఇవ్వబడుతుందని ముగ్గుల పోటీల నిర్వాహకులు తెలిపారు. ముందుగా పేర్లు నమోదు చేసుకున్న వారికి రంగులు ఉచితంగా అందజేస్తామని వారు తెలిపారు. ముందస్తు ఎంట్రీ కొరకు 8106914514 నెంబర్ కు సంప్రదించాలని తెలిపారు.

# సీనియర్ సీపీఐ(ఎం) సభ్యులు రేమల్లె బిక్షం మృతి

### -నికార్సైన మార్క్సిస్టు రేమల్లె బిక్షం- పీ. సోమయ్య

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి జనవరి 11ఉ సింగరేణి మండలంలోని సీనియర్ సీపీఐ(ఎం) సభ్యులు తవిసిబోడు కు చెందిన రేమల్లె బిక్షం(90) ఆదివారం మృతి చెందారు. వృద్ధాప్య అనారోగ్యం తో బాధపడుతూ బిక్షం మృతి చెందాడు. మృతదేహాన్ని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే. నరేంద్ర లు సందర్శించి పార్టీ పతాకాన్ని కప్పి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితాంతం కమ్యూనిస్టుగా, కూలి, భూమి కోసం వర్గ పోరాటాలు నిర్వహించిన నికార్సైన మార్క్సిస్టు రేమల్లె బిక్షం అని కొనియాడారు. రేలకాయలపల్లి ప్రాంతంలో పేదలకు పోడుభూమి, నివాసాలకు ఇళ్ల స్థలాలు కోసం పోరాటాలకు నేతృత్వం వహించార న్నారు. ఆమరజీవులు ఏలూరు లక్ష్మీనారాయణ, కేఎల్ నరసింహారావు, శీలం రాజయ్య సమకాలికులు గా ప్రజా సమస్యల మీద అనేక పోరాటాలు నిర్వహించిన ఘనత రేమల్లె బిక్షం కు దక్కిందన్నారు. మండలంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడుగా గుర్తింపు పొందిన రేమండ్ల బిక్షం మృతి పార్టీకి కి తీరని లోటన్నారు. కమ్యూనిస్టుగా ఆయన ఒక్కడే కాకుండా ఆయన కుటుంబం, బంధుమిత్రులు మొత్తాన్ని సీపీఐ(ఎం) లో నిలపడంలో రేమల్లె బిక్షం పాత్ర శ్లాఘనీయన్నారు. నేటి పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడటమే రేమల్ల బిక్షం గారికి ఇచ్చే నిజమైన ఇవ్వాలి అని తెలిపారు. ఈ సంతాప సభలో నాయకులు మన్నెం బ్రహ్మయ్య, ద్దెల నాగయ్య, పార్టీ మండల కమిటీ సభ్యులు రేగళ్ల మంగయ్య, యనమనగండ్ల రవిబాబు, రేమల్ల వీరస్వామి, రేమల్లె



జయపాల్, రేమల్లె బాబు, సునావత్ వెంకన్న, దొంతసర్ప లాలయ్య, చింతాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**నిజాయితీకి కట్టుబడిన రేమల్ల బిక్షం – పీ.సోమయ్య**

ప్రజా సమస్యలపై పోరాటాలతో పాటు నిజాయితీ కట్టుబడి రేమల్ల బిక్షం పని చేశారని సిపిఎం రాష్ట్ర నాయకులు పి.సోమయ్య అన్నారు. రేపల్లె బిక్షం మృతి వార్త తెలుసుకున్నాయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు పార్టీలో సీనియర్ కామ్రేడ్ అయినా రే మల్ల బిక్షం తనకు సన్నిహితుడన్నారు. కామేపల్లి మండలం ఊట్కూరులో పుట్టి పెరిగినాయన అక్కడ పార్టీ నిర్మాణంలో ముఖ్య భూమిక పోషించి కారేపల్లి మండలం చీమలపాడు వచ్చి పార్టీ సభ్యుడు గానే కొనసాగారన్నారు.నిజాయితీ కలిగిన పార్టీ సభ్యులు బిక్షం మృతి చాలా బాధాకరమన్నారు.

# ఐఎన్టియుసి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**



ఐఎన్టియుసి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జిల్లా సర్వసభ్య సమావేశం భారీ ర్యాలీ ని అసంఘటిత రంగం ఆటో యూనియన్ కార్మికుల ర్యాలీ ని నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి జెండా ఊపి ప్రారంభించారు సమావేశం స్థానిక ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్ నందు జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు కొత్త సీతారాములు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నగర పార్టీ అధ్యక్షులు దీపక్ చౌదరి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దిబ్బల సౌజన్య , రాష్ట్ర నాయకులు సాధు రమేష్ రెడ్డి , ఎస్సీ సెల్ అధ్యక్షులు బొందయ్య , ఐఎన్టియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఏ జలీల్, రాష్ట్ర ఐఎన్టియుసి ఆటో యూనియన్ నాయకులు మల్లేష్ గౌడ్ , మోటార్ వర్కర్స్ రాష్ట్ర నాయకులు రామకృష్ణ రెడ్డి ఎస్.వి.రమణ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో నూతి సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లా ఐఎన్టియుసి కి కొత్త సీతారాములు సేవలు ఎంతో అభినందనీయం. అలాగే కార్మికుల సమస్యలపై ఇక పై తక్షణం స్పందిస్తామని తెలిపారు నగర ఐఎన్టియుసి అధ్యక్షులు నరేష్ మోహన్ నాయుడు చాలా చురుకైన వ్యక్తి , పార్టీ కి కట్టుబడి ఉండి కార్యక్రమాలు చేయగలిగే సత్తా ఉన్న వ్యక్తి అని కొనియాడారు జిల్లా ఆటో మోటార్ రంగం అధ్యక్షులుగా పాల్వంచ కృష్ణ ని నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎల్లప్పుడూ మీ సమస్యల పట్ల తుమ్మల యుగంధర్ నాయకత్వంలో మీకు అందుబాటులో ఉంటామని నాగండ్ల దీపక్ చౌదరి తెలిపారు.



# మండలంలోని గేటు కారేపల్లిలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

### – భోగి సంక్రాంతి కనుమ పండుగల ముగ్గుల పోటీలు.. భోగి మంటలతో సందడే.. సందడి..

**సింగరేణిటకారేపల్లి డిసెంబర్ 11**







ఊసింగరేణి మండలలోని గేట్ కారేపల్లిలో ఆదివారం జరిగిన సంక్రాంతి పండుగ సంబరాలు అంబరాన్నంటి ఘనంగా నిర్వహించారు.ఈ సంబరాలు గ్రామపంచాయతీ కార్యదర్శి కె.అనూష, సర్పంచ్ పూసం ఎల్లయ్య,పాలకమండలి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు,మాజీ ఎంపీపీ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల ముఖ్య అతిథిగా హాజరైనారు.గ్రామంలో భోగి మంటలు వేసి చెడు పోయి కొత్త పాలకమండలి ఆధ్వర్యంలో శుభాలు జరగాలని వారు ఆకాంక్షించారు.అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించారు, ఈ ముగ్గుల పోటీలలో మహిళా,యువతులు ఉత్సవంతంగా పాల్గొన్నారు.ఈ ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఎంతో టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న ఈ రోజుల్లో మన సాంప్రదాయాన్ని సంస్కృతులను కాపాడేవి పండగలన్నారు.ఈ కొత్త పాలక వర్గం గేట్ కారేపల్లి గ్రామాన్ని అభివృద్ధిలో ముందంజలో ఉంచాలని వారు ఆకాంక్షించారు. అనంతరం సొసైటీ మాజీ అధ్యక్షులు దుగ్గినేని శ్రీనివాసరావును సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందుల శ్రీనివాస్,వార్డు సభ్యులు,గేటు కారేపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సాయిని తిరుపతయ్య,చెరుకూరి వెంకటేశ్వర్లు, తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి టీడీపి సిద్ధం

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**




త్వరలో జరగనున్న సత్తుపల్లి మున్సిపల్ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అన్ని స్థానాల్లో పోటీకి సిద్దమని జిల్లా టీడీపీ అధ్యక్షులు వాసిరెడ్డి.రామనాధం తెలిపారు.పట్టణ టీడీపీ అధ్యక్షుడు వినుకొండ రమేష్ అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో ఆదివారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఖమ్మం జిల్లా టీడీపీ అధ్యక్షులు వాసిరెడ్డి.రామనాధం హజరై మున్సిపల్ ఎన్నికలపై చర్చించారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చెయ్యాలని ఆసక్తి ఉన్న అభ్యర్థులు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో సంప్రదించాలని కోరారు .తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా నాయకులు రామనాధం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని చెయ్యవలసిన కార్యాచరణాలు పై మాట్లాడడం జరిగింది. చంద్రబాబు కూడా దీనికి సానుకూలంగా స్పందించడం జరిగింది. భవిష్యత్ లో జరిగే ప్రతి ఎన్నికల్లో టీడీపీ పోటీ చేస్తుందని తెలిపారు. అదే విధంగా జనవరి 18 న ఎన్టీఆర్ 30వ వర్ధంతి ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు పోట్రూ వెంకట రామరావు, తిమ్మిడి రాంబాబు, పలగాని రమ్య, మండల పార్టీ అధ్యక్షుడు గన్నేని రాం ప్రసాద్, కాకర్లపల్లి వైస్ ప్రెసిడెంట్ రాధాకృష్ణ, రాచర్ల చందు,మోహన్ రావు, ఉండవల్లి .శ్రీకాంత్,కొంగల.చెన్నకేశవ,మురళి రెడ్డి కల్లూరు, వేంసూరు మండల పార్టీ అధ్యక్షులు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముమ్మర ప్రచారం భారీ ఏర్పాట్లు

### –శతాబ్ది ఉత్సవ ముగింపు సభకు సన్నద్ధమవుతున్న ఖమ్మం

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**






భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభకు విస్తృత ప్రచారం జరుగుతుంది. అదే రీతిలో –సభను జయప్రదం చేసే క్రమంలో ఏర్పాట్లను ముమ్మరం చేశారు. లక్షలాది మంది ఈ సభకు హాజరు కావడంతో పాటు 15వేల మంది జనసేవాదళ్ కార్యకర్తలు నగర వీధుల్లో కవాతు చేయనున్నారు. జనసేవాదళ్ కార్యకర్తలతో పాటు ప్రదర్శనలో పాల్గొనే –సిపిఐ కార్యకర్తలు, ప్రజా సంఘాల బాధ్యులు కుడిచేతితో జెండా పట్టుకుని ఎడమ చేయి పైకెత్తి నినదించే రీతిలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు 40వేల జెండాలను సిద్దం చేస్తున్నారు. గడిచిన వారం రోజులుగా పార్టీ కార్యాలయంలో సిపిఐ కార్యకర్తలు కర్రలకు జెండాలను అమర్చే పనిలో నిమగ్నమయ్యారు. మరో పక్క ఖమ్మం నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా భారీ ఫ్లెక్సీలు, కటౌట్లను ఏర్పాటు చేస్తున్నారు. కమ్యూనిస్టు పార్టీ నేపథ్యం, పోరాట చరిత నేటి తరానికి తెలియజేయడంతో పాటు దేశ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, పాలకుల వైఖరి ప్రజా పోరాటాల అవసరాలను తెలియజేస్తూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నారు..అమరుల త్యాగాలను గుర్తు చేస్తూ భవిష్యత్తు పోరాటాలకు పిలుపునిచ్చేవిధంగా ప్రత్యేకంగా కటౌట్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈనెల 13న ఖమ్మం నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా భారీ బెలూన్లను ప్రచార కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేయనున్నారు. 14న జిల్లా వ్యాప్తంగా ఇంటింటిపై ఎర్రజెండాను ఎగురవేసేందుకు కార్యకర్తలను సంసిద్ధులను చేశారు. ఇప్పటికే జీపుజాతాలు ద్వారా రెండు దఫాలు జిల్లా వ్యాప్తంగా ప్రచారం నిర్వహించగా ఇప్పుడు అన్ని గ్రామాల్లోనూ ఆటోల ద్వారా శతాబ్ది –సంబురాల ముగింపు సభ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. మరో పక్క 40 దేశాల నుంచి హాజరయ్యే ప్రతినిధులకు ఆహ్వానం –పలకడంతో పాటు సిపిఐ జాతీయ, రాష్ట్ర నాయకులకు స్వాగత బ్యానార్లను ఏర్పాటు చేస్తున్నారు. 12న కవి సమ్మేళనం ఏర్పాటు చేశారు. మొత్తంగా ప్రచార కార్యక్రమాలతో ఒక పక్క ప్రచారం మరో పక్క ముమ్మర ఏర్పాట్లతో సభను జయప్రదం చేసేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా యావత్ యంత్రాంగం నిమగ్నమైంది.